ప్రజాశక్తి

మంగళవారం 4 నవంబర్ 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

రెచ్చిపోతున్న రేషన్ మాఫియా



- డీటీ, పోలీస్ అధికారి అండదండలు
- డీలర్ల నుంచి అక్రమ వసూళ్లు
- తిరువూరు నుంచి సరిహద్దు దాటుతున్న బియ్యం

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరులో రేషన్ మాఫియా రెచ్చిపోతోంది. సివిల్ సప్లయ్ డీటీ అండదండలతో తిరువూరు సర్కిల్‌కు చెందిన ఓ పోలీస్ అధికారి రక్షణ వలయంలో నియోజకవర్గ పరిధిలో రేషన్ మాఫియా తమ అక్రమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తోంది. రేషన్ మాఫియా డాన్ పెద్దిరెడ్డి రామచంద్రరావు మునకుళ్ల గ్రామానికి చెందిన వారితో తిరువూరు, గంపలగూడెం మండలాల్లోని రేషన్ డీలర్ల నుండి బియ్యాన్ని సేకరిస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. వైసిపి ప్రభుత్వంలో జయంతి గ్రామానికి చెందిన రేషన్ మాఫియా సత్యం ఈ రెండు మండలాల్లో ఎండియూ ఆపరేటర్ల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసేవాడు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రామచంద్రరావు తనకు అనుకూలంగా ఉండే తిరువూరు సర్కిల్‌కు చెందిన ఓ పోలీస్ అధికారిని బదిలీ చేయించుకుని ఆయనతో ఈ ప్రాంతంలో రేషన్ బియ్యం కొనుగోలు చేయటానికి వీల్లేదని జయంతి సత్యంను బెదిరించటంతో ఆయన ఈ సామ్రాజ్యాన్ని వదిలేశాడు. దీంతో సివిల్ సప్లయ్ డీటీ సహకారంతో రెండు మండలాలకు చెందిన రేషన్ డీలర్ల యూనియన్ నేతలతో రామచంద్రరావు మాట్లాడి రేషన్ బియ్యం తనకే అమ్మాలని, ప్రభుత్వం తమదే కాబట్టి కేసులు, దాడులు లేకుండా తాను చూసుకుంటానని చెప్పడంతో 81 మంది డీలర్లలో 95 శాతం మంది రేషన్ బియ్యాన్ని రామచంద్రరావుకు కిలో 16 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు. కార్డుదారుల వద్ద వేలిముద్ర తీసుకోక ముందే నెల చివరి రెండ్రోజుల్లో నేరుగా రేషన్ షాపుల నుంచే వాహనాల్లో అనుకున్న ప్రదేశానికి బియ్యాన్ని తరలించి అక్కడి నుండి లారీల ద్వారా రామచంద్రరావు చెప్పిన ప్రాంతానికి తరలిస్తున్నారు. బియ్యం తరలించే లారీలను ఎవరు అడ్డుకోకుండా తిరువూరు సర్కిల్ సరిహద్దు దాటే వరకు పోలీస్ అధికారి రక్షణ కవచంగా ఉంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

కూటమి ప్రభుత్వంలోనూ కొనసాగింపు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ (మిగతా 2లో)

నేడు కృష్ణాలో జగన్ పర్యటన

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: కృష్ణాజిల్లాలోని మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. మంగళవారం ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి పెనమలూరు సెంటర్ చేరుకుంటారు. ఉయ్యూరు బైపాస్, పామర్రు బైపాస్ మీదుగా పెడన నియోజకవర్గంలోని గూడూరు చేరుకుంటారు. మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిస్తారు. మధ్యాహ్నం అవనిగడ్డ హైవే మీదుగా తాడేపల్లి చేరుకుంటారు. జగన్ పర్యటన ఏర్పాట్లను మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని) సోమవారం పరిశీలించారు. ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు మేలు జరగాలనే ఉద్దేశంతో జగన్ పర్యటన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పత్తి రైతు ఆశలు ఆవిరి

- పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు
- రంగు మారడంతో రైతుల్లో ఆందోళన
- నష్టపరిహారం కోసం ఎదురుచూపులు



ప్రజాశక్తి-వీరులపాడు

పత్తి రైతు ఆశలు ఆవిరయ్యాయి. వర్షాలు, వరదలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇటీవల వచ్చిన మొంథా తుపాను వల్ల పత్తి, మొక్కజొన్న, మిర్చి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ ఏడాది సాగు చేపట్టిన నాటి నుండి వరుస వర్షాలతో రైతులు సతమతమవుతూనే ఉన్నారు. గతేడాది ధర లేక మిర్చి రైతులు భారీగా నష్టపోయారు. నష్టాల దృష్ట్యా ఈ ఏడాది ఎక్కువ శాతం మంది రైతులు పత్తి సాగు చేపట్టారు. గతేడాది పత్తి దిగుబడి ఆశాజనకంగా ఉండటంతో పాటు ధర ఉండటంతో పత్తి పంట వైపు మొగ్గు చూపారు. మండల వ్యాప్తంగా 3,393 హెక్టార్లలో పత్తి సాగు చేశారు. ఈ ఏడాది వ్యవసాయం ప్రారంభంలో అధిక వర్షాలు పడటంతో దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని రైతులు ఆశపడ్డారు. అయితే తుపాను దెబ్బకు సర్వం కోల్పోవాల్సి వచ్చిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తుపానుతో పాటు ఎగువ నుంచి వరదల కారణంగా పత్తి పంట నీట మునగటంతో తెల్ల బంగారం నల్లగా మారి దర్శనమిస్తుంది. ఎకరానికి 50 వేల వరకు పెట్టుబడి ఖర్చులు కాగా కౌలు రైతులకు మరో 20 వేల రూపాయలు వరకు అదనంగా పెట్టుబడి పెట్టారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అందకపోవటంతో ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి సాగు చేశారు. సాధారణంగా ఎకరానికి 12 నుంచి 15 క్వింటాళ్ల వరకు (మిగతా 2లో)

నష్టాన్ని చూడండి... పరిహారం ఇవ్వండి

'మీకోసం'లో రైతుల వినతులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

మొంథా తుపాను గాలులు, వర్షానికి వరి పొలాల్లోని కంకులన్నీ తప్ప, తాలు గింజలు వేయడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఘంటసాల మండలం లంకపల్లి, చల్లపల్లి మండలం మాజేరు గ్రామాలకు చెందిన రైతులు వాపోయారు. రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సోమవారం మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేధిక (మీ కోసం)లో ఘంటసాల మండలం లంకపల్లి, చల్లపల్లి మండలం మాజేరు గ్రామాలకు చెందిన రైతులు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీకి వినతిపత్రం అందించారు. వెంట తీసుకు వచ్చిన వరి దుబ్బుల కంకుల్లో పూర్తిగా తప్పపోయిన గింజలను కలెక్టర్‌కు చూపారు. ఎకరాకు రూ.30 వేలు పెట్టుబడి పెడితే 10 వేలు కూడా చేతికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. వరి పొలాలు నిలబడి ఉన్నాయనే కారణాన్ని చూపి అధికారులు పరిహారం జాబితాలో తమ పేర్లను నమోదు చేయడం లేదని, మార్గదర్శకాలను సడలించి వాస్తవంగా నష్టపోయిన రైతులందరికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మాజేరు, లంకపల్లి (మిగతా 2లో)

యాత్రికులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు : బాలాజీ 5లో

రైతులకు పరిహారం అందేలా చర్యలు : లక్ష్మీశ 8లో

మహిళ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన 'మీకోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. యనమలకుదురు డొంక రోడ్డు ప్రాంతానికి చెందిన తోట కృష్ణవేణి తన ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అయితే సమయానికి పోలీసులు అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది.



మహిళను అడ్డుకుంటున్న పోలీసులు

సమావేశానికి ముందు పోలీసులు భద్రతా తనిఖీలు నిర్వహించినప్పటికీ పెట్రోల్ సీసా గుర్తించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. మీకోసం కార్యక్రమంలో పోలీసులు తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. బాధితురాలు కృష్ణవేణి తన అత్తింటి వారు, ముఖ్యంగా నూతక్కి రాజేంద్రప్రసాద్ అండతో ఆస్తులు రానీయకుండా వేధిస్తున్నారని ఆరోపించింది. వేధింపులు, ఆర్థిక ఇబ్బందులు, పిల్లల పోషణలో ఎదురవుతున్న కష్టాల కారణంగా మనస్థాపంతో ఆత్మహత్యకు ప్రయత్నించానని వాపోయింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ బాలాజీ విచారణకు ఆదేశించారు.

నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలి

- సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు
- విజయవాడ కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: మొంథా తుపాను వల్ల నష్టపోయిన ప్రతి కౌలు రైతును ఆదుకోవాలని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. కౌలు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అన్నదాత సుఖీభవ అమలు చేయాలని, తుపానుకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్ల కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు చెప్పినట్లు నూతన కౌలు చట్టం తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వం భూ యజమాని అంగీకరించి సంతకం పెడితేనే కౌలు రైతులకు సిసిఆర్‌సిలు ఇచ్చేవారని, ఇది చాలా దుర్మార్గమని



ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న కౌలురైతు సంఘం నాయకులు

మండిపడ్డారు. దీని కారణంగా జిల్లాలో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ చట్టం మార్చాలని ప్రతిపక్షంలో ఉన్న టిడిపికి మొరపెట్టుకుంటే తాము అధికారంలోకి వస్తే నేరుగా కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా నేటికీ కౌలు రైతులకు (మిగతా 2లో)

టార్గెట్‌లు చేరుకోలేక...ఆందోళనలో రిజిస్ట్రార్లు...

ప్రజాశక్తి-విజయవాడ

ప్రభుత్వం విధించిన టార్గెట్‌లను అధిగమించలేక జిల్లాలోని రిజిస్ట్రార్లు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. నిర్దేశించిన లక్ష్యాని కనుగుణంగా స్టాంప్ డ్యూటీ రూపంలో రాబడి సాధించాలని "మెడమీద కత్తి పెట్టినట్లుగా" ... ప్రభుత్వం వ్యవహారశైలి తయారయింది. దీంతో టార్గెట్‌లో రీచ్ అవ్వలేక పలువురు రిజిస్ట్రార్లు గగ్గోలు పెడుతున్నారు. ఇలాగయితే ఉద్యోగం చేయడం కష్టమనే పద్దతిలో అధికారులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని ఆయా రంగాల్లో అన్ని విధాలుగా పడకేసిన మార్కెట్ ప్రభావం రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై కూడా పడటంతో అనుకున్నంత స్పీడ్‌గా రిజిస్ట్రేషన్లు ఉండటం లేదని క్షేత్ర స్థాయిలో పరిస్థితి కానీ, సంబంధిత అధికారుల రికార్డులు విధితం చేస్తున్నాయి. అయితే ఏదో ఒక రకంగా ప్రభుత్వానికి రాబడి సంపాదించాలంటూ అధికారులపై ప్రభుత్వం తీవ్రమైన వత్తిడి పెంచుతుంది. సంబంధిత శాఖకు చెందిన మంత్రి దగ్గర నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు రిజిస్ట్రార్లపై వత్తిడి పెంచుతుండటంతో ...అధికారులు ఏమి చేయాలో అర్థంకాక తీవ్రంగా మధనపడుతున్నారు. రూ. కోటి, అరకోటి అంటే ఏదో ఒక రకంగా కష్టపడతాము కానీ...పదులు కోట్లు రావాలంటే ఎక్కడ సాధ్యమని ఎన్‌టిఆర్ జిల్లాలోని ఆయా ఆయా రిజిస్ట్రార్ కార్యాలయ వర్గాలు బహాటంగానే వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపున ప్రజల్లో కొనుగోలు శక్తి పడిపోవడం, అన్ని రకాల వ్యాపార కార్యకలాపాలు ఎగుడు-దిగుడుగా ఉండటం, వీటి కనుగుణంగానే రియల్ ఎస్టేట్, భూముల క్రయ-విక్రయాలు, భవన నిర్మాణాలు, వాటి విక్రయాలు పూర్తి స్థాయిలో మందగించాయి. రియల్‌ఎస్టేట్ భూమ్ పూర్తిగా డల్ అయింది. దీని ప్రభావం రిజిస్ట్రేషన్ ప్రక్రియపై తీవ్రమైన ప్రభావం చూపించింది. ఉదాహరణకు పరిశీలిస్తే...విజయవాడ గాంధీనగర్ రిజిస్ట్రార్ కార్యాలయం ఒక నాడు నిత్యం రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ఖాతాదారులతో కిక్కిరిసిపోయేది. ఎన్‌టిఆర్ జిల్లాకే గాంధీనగర్ రిజిస్ట్రార్ కార్యాలయం గుండెకాయగా ఉండేది. కానీ నేడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఆస్థాయిలో లేకపోగా, కనీసం విధించిన టార్గెట్స్ చేరుకునేది ఎలా అంటూ సంబంధిత అధికారులు దిక్కులు చూడాల్సి వస్తోంది. 2025-26లో స్టాప్ డ్యూటీ ఫీజుల రూపంలో రూ. 309 కోట్లు రాబడి సాధించాల్సి ఉంది. కానీ గడిచిన ఈ అర్థం సంవత్సరం పరిస్తితిని పరిశీలిస్తే దాని లక్ష్యం సాధించడం ఆమడదూరంలో అన్నట్లుగా తయారయింది. గత సెప్టెంబర్ నాటికి రూ. 68 కోట్ల వరకు స్టాప్ డ్యూటీ రూపంలో రాబడి వచ్చినట్లు తెలుస్తుంది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం కనుగుణంగా గాంధీనగర్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోనే నెలకు రూ. 25 కోట్ల మేర రాబడి రాబట్టాల్సి ఉంది. ఈ లెక్కన గడిచిన అర్థసంవత్సరానికి రూ. 150 కోట్లకు పైగా స్టాప్ డ్యూటీ రూపంలో రాబట్టాలి. కానీ సగం మాత్రమే రాబడి వచ్చినట్లు తెలుస్తుంది. స్టాప్ డ్యూటీ రూపంలో రాబడి తగ్గడానికి, వ్యాపార లావాదేవీలు పడిపోవడానికి పలు కారణాలని రియల్టర్లు, బిల్డర్లు, క్రయ, విక్రయదారులు వెల్లడిస్తున్నారు. గాంధీనగర్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ప్రధానంగా సింగ్‌నగర్, కండ్రిక, భవానీపురం, కబేళా తదితర ప్రాంతాలున్నాయి. అయితే గత ఏడాది బుడమేరు వరదలు సంభవించి ప్రాణనష్టంతో పాటు ఆస్తి నష్టం, ఇతర అనేక రూపాల్లో ప్రజలు దెబ్బతిని, నేటికీ కోలుకోలేని స్థితికి నెట్టబడటం, ఈ ప్రాంతంలో భూములు, స్థలాలు, భవనాల క్రయ-విక్రయాలు ఆశించిన మేరకు ఏమో కానీ...కనీస స్థాయిలో కూడా జరగడం లేదని ఆ ప్రాంత రియల్ ఎస్టేట్ దారులతోపాటు బిల్డర్లు, సంబందిత అధికారుల సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. ఇదే పరిస్థితి కబేళా, భవానీపురంపై కూడా ఉంది. రియల్ ఎస్టేట్ కానీ, బిల్డింగ్స్ క్రయ, విక్రయాలు, ఇతర రూపాల్లో కూడా వ్యాపార లావాదేవీలు మందగించాయి. అయినా స్టాప్ డ్యూటీ టార్గెట్స్ అధిక మించాలంటూ అధికారులపై పెరుగుతున్న వత్తిడితో విధులు కూడా సక్రమంగా చేసే పరిస్తితి లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు.

మొదటిపేజీ తరువాయి

రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

హడావుడి చేసి కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం పట్టుకున్నారు. ప్రజలు కూడా హర్షించారు. అయితే ఆ స్థాయిలో చర్యలు లేకపోవడంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారు. 2019 నుంచి 2024 వరకు వైసిపి ప్రభుత్వంలో రేషన్ వ్యాపారం చేసిన రామచంద్రరావు కూటమి అధికారంలోకి రాగానే పార్లమెంట్ స్థాయి టీడీపీ ప్రజాప్రతినిధి దగ్గరకు చేరి పోలీస్ అధికారి రక్షణతో సివిల్ సప్లై అధికారుల అండదండలతో తిరువూరు నియోజకవర్గంలో తన అక్రమ రేషన్ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. రామచంద్రరావుకు బియ్యం విక్రయించని డీలర్ షాపులను మాత్రమే డీటీ తనిఖీ చేస్తూ జిల్లా కలెక్టర్, సివిల్ సప్లయ్ విజిలెన్స్ అధికారులు వచ్చినప్పుడు మాత్రమే మండలంలో కనిపిస్తున్నారు. రామచంద్రరావు, డీలర్లు ఇచ్చే నెల వారీ మామూళ్లను డీటీ నేరుగా తీసుకోకుండా తన తండ్రి ద్వారా నెలనెలా ఒక్కో డీలర్ నుండి రూ.1500 వసూళ్లు చేస్తున్నారని, ఇలా గంపలగూడెం, తిరువూరు మండలాల్లో ఉన్న 81 మంది డీలర్ల దగ్గర నుండి ఆయా మండలాల యూనియన్ నేతలు రూ.1,21,500 వసూలు చేసి డీటీ తండ్రికి ఇస్తున్నారని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

నష్టాన్ని చూడండి... పరిహారం ఇవ్వండి

గ్రామాల రైతులు తిరుమలశెట్టి బాలనాగేశ్వరరావు, పరిశే చలపతిరావు, యు.వెంకట్రామయ్యలతో పాటు ఆయా గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. తుపాను సందర్భంగా ప్రభుత్వం అందించిన రేషన్ సరుకులు మొవ్వ మండలం పెదముత్తేవి గ్రామంలోని తొమ్మిది మత్స్యకార కుటుంబాలకు అందలేదని, వెంటనే రేషన్ అందించాలని ఆ గ్రామానికి చెందిన మత్స్యకారులు కట్టా సుబ్రహ్మణ్యం, కోతాడి శివ తదితరులు కలెక్టర్‌ను కోరారు. ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని పెనమలూరు మండలం కానూరుకు చెందిన మోర్ల సరోజిని, బి.వరలక్ష్మి, బి.సుజాత తదితరులు కోరారు. కాంట్రాక్టు వర్కు చేసిన నగదు చెల్లించమని కోరితే ఎంబుక్ కనిపించడం లేదని ఏడాదిగా ఎంపిడివో కార్యాలయ అధికారులు చెబుతున్నారని, తాను వర్కు చేసిన బిల్లు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని కోడూరు మండలం వి.కొత్తపాలెం గ్రామానికి చెందిన ఆర్ పిచ్చేశ్వరరావు కలెక్టర్‌ను కోరారు. తన తల్లి అర్జా లూర్ధుమాతకు ఆధార్ కార్డు కోసం ప్రూఫ్‌లు కావాలని అడుగుతున్నారని, అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమైనప్పుడు ప్రూఫ్‌లు కాలిపోయాయని తెలిపారు. ఆధార్ కార్డు లేకపోవడంతో గుండె జబ్బుతో బాధపడుతున్న తన తల్లికి వైద్య సేవలు అందడం లేదని, జిల్లా అధికారులు తన తల్లికి ఆధార్ కార్డు ఇప్పించాలని కోటేశ్వరి కోరారు.

నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలి

గుర్తింపు కార్డులు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌలు రైతులకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు ఇవ్వాలని కోరారు. కౌలు రైతులు ప్రభుత్వ ప్రోత్సాహం లేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. వ్యవసాయంలో 80 శాతం ఉన్న కౌలు రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడాలన్నారు. గ్రామ సభల ద్వారా కౌలు రైతులను గుర్తించాలని, కౌలు రైతుల పేరిట ఈక్రాప్ నమోదు చేయాలని, తుపాన్ వల్ల నష్టపోయిన ప్రతి కౌలు రైతుకు నష్టపరిహారం అందించాలని, ఎన్యుమరేషన్ ఈ నెల 15 వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జె.వెంకటేశ్వరరావు, కార్యదర్శి గువ్వల సీతారామరెడ్డి, సహాయ కార్యదర్శి చిరుమామిళ్ల హనుమంతరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు, జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన కౌలు రైతులు పాల్గొన్నారు.

పత్తి రైతు ఆశలు ఆవిరి

పత్తి దిగుబడి వస్తుందని, తుపాను కారణంగా ఎకరానికి రెండు నుంచి మూడు క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ధర ఎనిమిది వేలు ఉన్నా ప్రైవేట్ వ్యాపారస్తులు పత్తి రంగు మారిందని 4 నుండి 3 వేల రూపాయలకు వరకు గ్రామాల్లో రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తే రైతుకు మేలు జరిగిందని రైతులు కోరుతున్నారు. పంట నష్టం అంచనా వేయడానికి వ్యవసాయ అధికారులు విఫలమయ్యారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని కోరుతున్నారు. దీనిపై వ్యవసాయ అధికారి జోగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో అకాల వర్షం కారణంగా పత్తి పంటకు నష్టం వాటిల్లినట్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, రైతులను ఆదుకుంటామని చెప్పారు.

CHANGE OF ADDRESS FOR PASSPORT

I, VEMIREDDY KRISHNA REDDY, S/o. VEMIREDDY LAKSHMI NARAYANA REDDY. My address I, Declare that , I am changing my from OLD ADDRESS D. NO: 41-1/7- 11/5, GOWTHAMI NAGAR, 2nd LINE, KRISHNA LANKA, VIJAYAWADA- 13, NTR DIST. TO NEW ADDRESS : D. NO. 23-32-48, 2nd FLOOR, PAPARAJU STREET, CHURCH ROAD SATYANARAYANAPURAM, VIJAYAWADA, NTR Dist 520011, FOR PASSPORT CORRECTION.

CHANGE OF NAME

I, **JITENDRA KUMAR PUROHIT, S/O. MISRIMAL PUROHIT (Old Name)**, residing at D.No. 27-37-20, Opp, Ayurvedic Hospital, Governorpet, M.G Raod, Vijayawada, NTR District, Andhra Pradesh - 520002. My Name has been changed to **JITENDRA KUMAR MISRIMAL, S/O. MISRIMAL PUROHIT (New name)**. Here after my name is known as **JITENDRA KUMAR MISRIMAL, S/O. MISRIMAL PUROHIT (New name).**

పేరుమార్పు ప్రకటన

అవనిగడ్డ మండలం, అవనిగడ్డ పంచాయతీ శివారు కొత్తపేట గ్రామానికి చెందిన విన్నకోట నాగమణి, W/o వెంకటేశ్వరరావు పేరుమార్పు గురించి. తన వివాహానికి ముందు **అర్జా నాగరత్నం** గా పిలిచేవారని 2015 సం॥లో ఆర్.పి.ఎల్.ఐ. పాలసీలో కూడా తన పేరు **అర్జా నాగరత్నం W/o విన్నకోట వెంకటేశ్వర రావు**గా నమోదు చేయటం జరిగింది. నా ఆధార్‌కార్డులో కూడా **విన్నకోట నాగమణి** గానే నమోదు అయ్యింది. అందువల్ల **విన్నకోట నాగమణి** లేదా **అర్జా నాగరత్నం** W/o **వెంకటేశ్వరరావు** తన పేర్లుగానే గుర్తించవలసినదిగా యావన్మందికి తెలియ పరచుకుంటున్నాను.

ఇట్లు
విన్నకోట నాగమణి W/o వెంకటేశ్వరరావు
కొత్తపేట, అవనిగడ్డ గ్రామం,
అవనిగడ్డ మండలం--521121, కృష్ణాజిల్లా.

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా కోర్టు : విజయవాడ
I.A.No. 676/2025 in O.S.No. 224/2016

Between: Tulimilli Bhavya & another - Petitioner / Plaintiffs
and
Tulimilli Narayana Rao & others - Respondents / Defendents
To : R-2 Guthikonda Venkateswara Rao, S/o. Narayana Rao
D.No. 7-5-1, Ramesh Nilayam Road, Opp: Ford Show Room, Prasadampadu, Eluru Road, Vijayawada.
R-3 Sabbineni Venkata Narasimha Rao, S/o. Chalamaiah, R/o. D.No. 74-32-122, Saraswathi 'A' Mega Estates, Damera Nagar, Patamata, Vijayawada-520007.

పై నెంబరు పిటీషనులో 2వ మరియు 3వ రెస్పాండెంట్లు ఎన్ని పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారా రిజిస్టరు పోస్టు ద్వారా నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారు సబ్స్టిట్యూట్ సర్వీసు అనగా పేపరు పబ్లికేషను ద్వారా నోటీసులు ఆర్డరు చేసినారు. కావున పై తెలిపిన 2వ మరియు 3వ రెస్పాండెంట్లు ది.19-11- 2025న ఉదయం 10-30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, తమ లాయరు గారి ద్వారా గానీ హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న తెలుపగలరు. లేని యెడల వీరి పరోక్షమున తీర్మానించబడును.

// By order \\
ఇట్లు
మెట్టపల్లి శివరాంబాబు, అడ్వకేటు,
విజయవాడ. సెల్: 7659898985
విజయవాడ, ది.03-11-2025

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు న్యాయస్థానం జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No.425/2025 in O. S. No. 1/2020

Between:-
షేక్ మొహిద్దిన్(లేటు)
షేక్ లాల్ మీయా మరియు ఇతరులు ....పిటిషనర్స్
మరియు
సంఘు నాగమయ్య మరియు 9 మంది ఇతరులు ...రెస్పాండెంట్స్

R4. చంద్రుపట్ల కమలాదేవి, భర్త రామ్మూర్తి, ముండ్లపాడు గ్రామం , పెనుగంచిప్రోలు మండలం, ఎన్టీఆర్ జిల్లా.
R9. యలమద్ది లక్ష్మీనరసింహారావు, తండ్రి వెంకట నరసయ్య, ముండ్లపాడు గ్రామం, పెనుగంచిప్రోలు మండలం, ఎన్టీఆర్ జిల్లా.

పై నెం. I.A.No.425/2025 యందు 4,5 రెస్పాండెంట్స్ అయిన మీకు, పై కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొన కుండా కాలయాపన చేయుచున్నందున కోర్టు నోటిసులు జారీ చేసి యున్నారు. ఇందు నిమిత్తం మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది. 6-11-2025 వ తేదీన ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసు కొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

//శ్రీ కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
గుర్రాల వెంకటరత్నం,
బి. రమేష్ బాబు
న్యాయవాదులు,
నందిగామ, **నందిగామ, ఎన్టీఆర్ జిల్లా, ఎపి.**
ది.11-10- 2025 సెల్.**9700464648**

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు న్యాయస్థానం జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No.426/2025 in O. S. No. 1/2020

Between:-
షేక్ మొహిద్దిన్(లేటు)
షేక్ లాల్ మీయా మరియు ఇతరులు ....పిటిషనర్స్
మరియు
సంఘు నాగమయ్య మరియు 9 మంది ఇతరులు ...రెస్పాండెంట్స్

R4. చంద్రుపట్ల కమలాదేవి, భర్త రామ్మూర్తి, ముండ్లపాడు గ్రామం , పెనుగంచిప్రోలు మండలం, ఎన్టీఆర్ జిల్లా.
R9. యలమద్ది లక్ష్మీనరసింహారావు, తండ్రి వెంకట నరసయ్య, ముండ్లపాడు గ్రామం, పెనుగంచిప్రోలు మండలం, ఎన్టీఆర్ జిల్లా.

పై నెం. I.A.No.426/2025 యందు 4,5 రెస్పాండెంట్స్ అయిన మీకు, పై కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొన కుండా కాలయాపన చేయుచున్నందున కోర్టు నోటిసులు జారీ చేసి యున్నారు. ఇందు నిమిత్తం మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది. 6-11-2025 వ తేదీన ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసు కొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

//శ్రీ కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
గుర్రాల వెంకటరత్నం,
బి. రమేష్ బాబు
న్యాయవాదులు,
నందిగామ, **నందిగామ, ఎన్టీఆర్ జిల్లా, ఎపి.**
ది.11-10- 2025 సెల్.**9700464648**

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు న్యాయస్థానం జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No.427/2025 in O.S.No.1/2020

Between:-
షేక్ మొహిద్దిన్(లేటు)
షేక్ లాల్ మీయా మరియు ఇతరులు ....పిటిషనర్స్
మరియు
సంఘు నాగమయ్య మరియు 9 మంది ఇతరులు ...రెస్పాండెంట్స్

R4. చంద్రుపట్ల కమలాదేవి, భర్త రామ్మూర్తి, ముండ్లపాడు గ్రామం , పెనుగంచిప్రోలు మండలం, ఎన్టీఆర్ జిల్లా.
R9. యలమద్ది లక్ష్మీనరసింహారావు, తండ్రి వెంకట నరసయ్య, ముండ్లపాడు గ్రామం, పెనుగంచిప్రోలు మండలం, ఎన్టీఆర్ జిల్లా.

పై నెం. I.A.No.427/2025 యందు 4,5 రెస్పాండెంట్స్ అయిన మీకు, పై కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొన కుండా కాలయాపన చేయుచున్నందున కోర్టు నోటిసులు జారీ చేసి యున్నారు. ఇందు నిమిత్తం మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది. 6-11-2025 వ తేదీన ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసు కొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

//శ్రీ కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
గుర్రాల వెంకటరత్నం,
బి. రమేష్ బాబు
న్యాయవాదులు,
నందిగామ, **నందిగామ, ఎన్టీఆర్ జిల్లా, ఎపి.**
ది.11-10- 2025 సెల్.**9700464648**

వేలం ప్రకటన
2 మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, తిరువూరు వారి కోర్టులో
E.P.No.30/2023 in O.S.No. 139/2021

Between:
పోతురాజు వెంకటేశ్వర్లు ... DHR
And
మాడుగుల విజయమ్మ మరియు ఇంకొకరు .... JDr

1St JDR తాలూకు స్థిరాస్తిని పైనెంబరు గల దావాలో డిక్రీ బాకీ క్రింద జప్తు కాబడి వేలం కావలసిన స్థిరాస్తిని ది.21-11-2025వ తేదీన ఉదయం 10-30 గంటలకు పైన తెలిపిన కోర్టు వారి యెదుట వేలం జరిపించుటకు వాయిదావేసియున్నారు. కావలసినవారు వేలంపాటలో పాల్గొని వేలంపాట పాడుకొనవచ్చును. వేలం కావలసిన స్థిరాస్తి వివరము ఎన్టీఆర్ జిల్లా, గమలగూడెం మండలం, ఆర్లపాడు రెవెన్యూ గ్రామంలోని RS.No.55/2 దాఖలా య.0-50 సెంట్ల మెరక భూమికి హద్దులు
తూర్పు : మాడుగుల యాకోబు భూమి
దక్షిణం : గొల్లమందల కాటయ్య భూమి
పడమర: చేబ్రోలు శ్రీను భూమి
ఉత్తరం : కొంగల సోమయ్య మరియు కొంతమంది భూమి "శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం" :
DHR విలువ రూ.4,00,000/- (నాలుగు లక్షల రూ॥లు)
అమీనా విలువ రూ.3,25,000/-
(మూడు లక్షల ఇరవైఐదు వేల రూ॥లు)

ఇట్లు
చింతల వెంకట రెడ్డి, న్యాయవాది.
తిరువూరు **తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా**
ది.1-11-2025 సెల్ నెం. **9440764148**



పంట నష్టం నమోదు

ప్రజాశక్తి-చల్లపల్లి : మొంథా తుఫానుతో దెబ్బతిన్న వరిపంట నమోదు కార్యక్రమం చురుకుగా చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి కే.మురళీకృష్ణ తెలిపారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డలో పంట నమోదు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తుఫాన్ ప్రభావానికి గురై 33 శాతంపైగా దెబ్బ తిన్న చేల రైతుల వివరాలు ఏపీ ఎయిమ్స్ యాప్ లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఈ-క్రాప్ నమోదు గతంలోనే పూర్తి చేసినట్లు తెలిపారు. మండల పరిధిలోని వెలువోలులో గ్రామ రెవెన్యూ అధికారి ముదునూరి అమరేశ్వర రావు, వీఆర్‌ఏ కొడాలి అనురాధ నీట మునిగిన వరి పంట పొలాలను సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యవసాయ అధికారులతో కలిసి పంట నష్టని అంచనా వేసి పై అధికారులకు నివేదిక పంపనున్నట్లు అని తెలిపారు.

30న ఒంగోలులో ఎంవి కృష్ణారావు శతజయంతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 30వ తేదీన ఒంగోలులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళా మిత్రమండలి, తెలుగులో గిలి ఆధ్వర్యంలో ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగే ఈ వేడుకల్లో కళామిత్ర మండలి జాతీయస్థాయి పురస్కార ప్రధానోత్సవం జరగనుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐపీఎస్ అధికారి, సామాజికవేత్త, మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణకు "నూనె వెంకాయమ్మువెంకటరత్నం స్మారక జీవన సాఫల్య పురస్కారం2025 ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు విచ్చేయనున్నట్లు తెలిపారు.

అవనిగడ్డ డిప్యూటీ ఎంపిడిఒగా చంద్రశేఖర్



ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండల పరిషత్ డిప్యూటీ ఎంపీడీవోగా డి .చంద్రశేఖర్ సోమవారం విధుల్లో చేరారు. కాకినాడ జిల్లా పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతిపై అవనిగడ్డకు బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

మీకోసం అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల నుండి అందే మీకోసం అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ హాలులో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ పర్వీన్ జాహిద్, కె.ఆర్. ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, ఆర్డీవో స్వాతి, సిఐ శ్రీనులతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి హరిహరనాథ్, జ జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర్, డిపిఒ డాక్టర్ జే అరుణ తదితరులుపాల్గొన్నారు.

తుఫానుతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : రైతు సంఘం

మొంథా తుఫాను నష్టపరిహారం సంబంధించి పూర్తి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలని, బంటుమిల్లి ప్రధాన కాలువ పరిధిలో రబీ వరి సాగుకు అనుమతి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శివ నాగేంద్రరావు, గౌరీశెట్టి నాగేశ్వరరావు ఆద్వర్యంలో జిల్లా కలక్టర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. అర్జీ ఇచ్చిన వారిలో కొమాళ్ళపూడి, సర్పంచ్ ప్రత్తిపాటి రామాంజనేయులు,ఆక్వా రైతులు, జిల్లా నాయకులు ఉన్నారు.



తుపానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

కౌలు రైతులు అందరికీ అన్నదాత సుఖీభవ పథకం అందించాలి : కౌలు రైతుల సంఘం

అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు టీవీ లక్ష్మణ స్వామి, కార్యదర్శి పంచకర్ల రంగారావు తదితర రైతులు అర్జీ అందజేశారు. కౌలు రైతులు అందరికీ , తుఫానులో నష్టపోయిన రైతులు, కౌలు రైతులందరికీ సజావుగా ఎన్యూమరేషన్ చేసి నష్టపరిహారం అందించాలన్నారు.

అన్నసమారాధనకు విరాళాలు

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక గౌరీశంకరపురంలో ఉన్న శ్రీ గౌరీ శంకరస్వామి వారి దేవస్థానంలో ప్రతి నెల ఆఖరి గురువారం శ్రీ సాయిబాబా వారి మందిరంలో భక్తుల సహాయ సహకారములతో నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమానికి సోమవారం స్దానికులు విరాళాలు అందించారు. దాసరి కిషోర్, సూర్య కుటుంబ సభ్యులు రూ.20,000లు, అమజాల పూర్ణచంద్రరావు రూ.1100లు, ఆంజనేయులు రూ.1000లు విరాళంగా అందజేసినట్లు కార్యనిర్వహణాధికారి కె.వి. గోపాలరావు తెలిపారు.



విరాళాలు అందజేసిన భక్తులు

ఫ్లెక్సీ ఆవిష్కరణ

ప్రజాశకి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో వారం రోజుల పాటు ఆరోగ్య దినోత్సవం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఒకే ఆరోగ్య దినోత్సవం అవగాహన వారోత్సవాలపై రూపొందించిన ఫ్లెక్సీని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 3 వ తేదీ సోమవారం నుండి 9వ తేదీ వరకు ఒకే ఆరోగ్యం వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా ఈనెల 4 వ తేదీన జునోటిక్ జబ్బులపై పశుసంవర్ధక శాఖ అవగాహన కార్యక్రమాలు, 5వ తేదీన అన్ని పాఠశాలలు, కళాశాలల్లో జీవవైవిధ్యం, ఆహార భద్రతపై పోటీలు చర్చలు ఔట్రీచ్ కార్యక్రమం, ఈనెల 6 వ తేదీన పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు .ఈనెల 7వ తేదీన కీటకాల ద్వారా మంచినీటి ద్వారా వ్యాప్తి చెందే జబ్బుల పై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు .ఈనెల 8వ తేదీన ఏ.యం.ఆర్ దినంగా పాటించి యాంటీబయాటిక్ మందుల వాడకంపై ఆరోగ్య సిబ్బందికి ఫార్మసిస్టులకు, జంతు ప్రేమికులకు అవగాహన కలిగించాలన్నారు. ఈనెల 9వ తేదీన నివేదికలు డాక్యుమెంటేషన్లను సిద్ధం చేసి సమీక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ హరిహిం జాహీద్, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి ఆర్డిఓ స్వాతి ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



7న హాకీ శతాబ్ది వేడుకలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : భారత దేశంలో హాకీ క్రీడ ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా హాకీ శతాబ్ది వేడుకలకు జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ శ్రీకారం చుట్టారు. కృష్ణా జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మచిలీ పట్నం కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ మందిరంలో హాకీ శతాబ్ది వేడుకల గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాకీ భారతదేశపు గర్వకారణమైన జాతీయ క్రీడగా నిలిచిందన్నారు. జిల్లాలో హాకీ అభివద్ధి కోసం అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. హాకీ కృష్ణా జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడూరు జెడ్‌పి హై స్కూల్‌లో నవంబర్ 7న శతాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్వీన్ జాహిద్, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, ఆర్డిఓ స్వాతి, సి ఐ శ్రీను, హాకీ కష్ణా జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సన్నిధి నాగసాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హాకీ పోస్టరు ఆవిష్కరిస్తున్న అధికారులు

చేనేత కార్మికులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి- గూడూరు : మొంథా తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన గూడూరు మండలం మల్లవోలు గ్రామంలోని చేనేత కార్మికులకు నిత్యావసర సరుకులు బియ్యం, కందిపప్పు, పంచదార, మంచినూనె, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు సోమవారం పంపిణీ చేశారు. టిడిపి మండల అధ్యక్షుడు పోతన స్వామి, గూడూరు ఎమ్మార్వో రాజ్యలక్ష్మి, అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, కోనపరెడ్డి పెద్దిరాజులు, మల్లవోలు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బాసంశెట్టి శ్రీనివాసరావు, ప్రత్తిపాటి నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.



బైకు దొంగలు అరెస్టు

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలం కోసూరు గ్రామంలో గత నెల 24న వంకాయల వరబాబు కు చెందిన పల్సర్ బైక్ దొంగతనం చేసిన కేసులో ముద్దాయిలైన కోసూరు కు చెందిన పెదపూడి రత్నగిరి, డొక్కు సుధాకర్, బొర్రా సాయిబాబు లను అరెస్ట్ చేసినట్లు కూచిపూడి ఎస్సై కేఎన్ విశ్వనాథ్ తెలిపారు. వారి వద్ద నుంచి మూడు మోటార్ సైకిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలను కోర్టుకు హాజరుపరచగా రిమాండుకు పంపినట్లు వివరించారు.

రేషన్ బియ్యం స్వాధీనం




ప్రజాశక్తి - కోడూరు : కోడూరు మండల పరిధి లోని ఉల్లిపాలెం గ్రామంలో వెయ్యి కేజీల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. ఎస్సై చాణిక్యకు వచ్చిన సమాచారం మేరకు ఉల్లిపాలెం గ్రామం లోని పెద్ద సింగు రాంబాబుకి చెందిన వ్యక్తి వద్ద దాదాపు 20 మూటల్లో ఉన్న బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒక్కొక్క బ్యాగులో 50కేజీలు చొప్పున వెయ్యి కేజీల బియ్యం ఉన్నట్లు ఎస్ఐ చాణక్య తెలిపారు. పెద్ద సింగు రాంబాబుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఒకరిని కాపాడిన మత్స్యకారులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని దక్షిణ చిరువోలు లంక గ్రామంలో కృష్ణా నదిలో పుష్కర ఘాటు వద్ద స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నదిలో పడి మునిగిపోతున్న రామచంద్రపురం గ్రామస్తుడు బచ్చు మురళి (కానీ) మత్స్యకారులు కాపాడారు. కార్తీక సోమవారం కావడంతో స్నానానికి దిగిన మురళి నీటి వరవడికి నదిలో పడి కొట్టుకుపోతుండగా ఆ ప్రాంతంలో చెరువుల వద్ద కాపలా ఉండే వెంకన్న నది మధ్యలో మనిషి కొట్టుకుపోతున్నట్లు గమనించి దగ్గర్లో ఉన్న అడుగు వారి పాలెం గ్రామస్తులకు సమా చారం అందించడంతో హుటాహుటిన స్పందించిన మత్స్యకారులు రెండు బృందాలుగా ఏర్పడి పడవ సహాయంతో వి కొత్తపాలెం దగ్గర అతన్ని రక్షించి బంధువులకు అప్పగించారు.

ప్రముఖ వైద్యులు మాధవసాయి మృతి



ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం పాగోలు గ్రామానికి చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ చిరుమామిళ్ల మాధవసాయి (84) మృతిచెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్న ఆయన విజయవాడలో కుమారుడి నివాసంలో సోమవారం తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గుంటూరు గవర్నమెంట్ హాస్ప టల్లో హెచ్ఓడిగా సేవలందించి, ఉద్యోగ విరమణ అనంతరం పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో సూపరెండెంట్‌గా సేవలందించారు. పుట్టిన ఊరిపై మమకారంతో ప్రతి నెల గ్రామంలో ఉచిత వైద్య సేవలను అందిం చేవారు. ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామమైన పాగోలు గ్రామా నికి తీసుకునిరాగా స్వచ్ఛ సుందర చల్లపల్లి రథసారథి డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్, వివేకానంద డిగ్రీ కాలేజీ డైరెక్టర్ యార్లగడ్డ శివప్ర సాద్, మేకా కమలాకర రావు (పెద్దబ్బాయి), ఎంపీటీసీ సభ్యులు మేకా బంగారుబాబు తదితరులు సందర్శించి నివాళులార్పించారు.

14న సంగీత వాగ్గేయకారుల సంస్మరణోత్సవాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : శాస్త్రీయ సంగీత పరిరక్షణకు పెద్దపీట వేసి, వర్ధమాన కళాకారులకు వేదిక కల్పిస్తూ ఉద్దండులైన సంగీత విద్వాంసుల సభలు నిర్వహిస్తూన్న శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి డిసెంబర్ 14న వాగ్గేయకారుల సంస్మరణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సమితి ప్రధాన కార్యదర్శి సివి రావు తెలిపారు. వీణ కుప్పయ్యర్, స్వాతి తిరునాళ్, సుబ్బరాయశాస్త్రి, పల్లవి గోపాలయ్యర్, రామ్నాథ్ శ్రీనివాస్ అయ్యంగార్, పొన్నయ్య పిళ్ళై, పట్నం సుబ్రహ్మణ్యఅయ్యర్, ముత్తయ్య భాగవతార్, మైసూరు వాసుదేవాచారి, జిఎన్‌బి వారల కృతులు వచ్చిన వారు పాడేందుకు, వాయించేందుకు అభ్యర్థులు ఎవరైనా కృతుల వివరాలతో ఈ నెల 20వ తేదీ లోపు వారి పేర్లను 98668 64340 నెంబర్ ద్వారా తెలియజేయాలని తెలిపారు. సంగీతం నేర్పించే గురువులు ఈ వాగ్గేయకారుల కతులను నేర్పించి పంపించేందుకు సిద్ధం చేయగలరని ఆశిస్తున్నట్లు తెలిపారు. 3, 2, 1 కృతులు పాడే వారికి ఆ విధమైన సమయాన్ని కూడా కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

టీచర్లు మానసిక, ఆరోగ్య ఛాంపియన్లు కావాలి

- ప్రముఖ సైకాలజిస్ట్ విమల

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఉపాధ్యాయులు కేవలం బోధకులుగా మిగిలిపోకుండా, విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించే ఛాంపియన్లుగా మారాల్సిన అవసరం ఉందని ప్రముఖ మనోవిజ్ఞానవేత్త, ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ టి.డి.విమల అన్నారు.



ఎస్.ఆర్.ఎస్.వి బీఈడీ కాలేజీ ఆధ్వర్యాన సోమవారం 'ఎంపవరింగ్ టీచర్స్ యాజ్ మెంటల్ హెల్త్ చాంపియన్స్ ఫర్ స్టూడెంట్స్' అనే అంశంపై ప్రసంగ సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విమల మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు చదువుపై ఒత్తిడి, పరీక్షల భయం, ఇతరులతో పోలికలు, కుటుంబ సమస్యలు, సోషల్ మీడియాలో ఒత్తిడి, ఒంటరితనం, ఆత్మవిశ్వాస లోపం, నిరాశ వంటి అనేక మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, ఈ పరిస్థితుల్లో ఉపాధ్యాయుడు విద్యార్థికి మానసిక మద్దతు అందించే మొదటి వ్యక్తిగా నిలవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆకెళ్ళ సూర్య కనకదుర్గ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల మనస్సును అర్థం చేసుకునే మిత్రుడిగా, తరగతి గదిలో భద్రతాపూర్వకమైన వాతావరణాన్ని సష్టించాలన్నారు. కళాశాల సెక్రటరీ మాజేటి సతీష్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో వెల్ బీయింగ్ కరికులమ్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టాలన్నారు. బి.ఇడి విద్యార్థులు రాసిన పరిశోధన పత్రాల సంకలనాన్ని ఆయన ఆవిష్కరించారు. కమిటీ అధ్యక్షుడు మహంకాళి మోహనరావు, చిట్టూరి హై స్కూల్ సెక్రటరీ డి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

వన్ హెల్త్‌పై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : జంతువుల నుంచి సంక్రమించే వివిధ వ్యాధులను నివారించాలన్న లక్ష్యంతో ఒకే ఆరోగ్యం (వన్ హెల్త్) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఒకే ఆరోగ్యం (వన్ హెల్త్) కార్యక్రమాన్ని పోస్టర్ ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం నవంబర్ మూడవ తేదీని వన్ హెల్త్ డే గా జరుపుకుంటారని చెప్పారు. బర్డ్ ఫ్లూ, రేబిస్, కోవిడ్ వంటి వ్యాధులు జంతువుల నుంచి మనుషులకు సంక్రమిస్తాయని, అలాంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో వారం రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైద్య, ఆరోగ్య, పశుసంవర్ధక, వ్యవసాయ, పర్యావరణ, విద్యా శాఖల తో సమావేశాలు, క్షేత్రస్థాయి పర్యటనలు, సదస్సులు, పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, జంతువుల ఆరోగ్యం పై కూడా అవగాహన కల్పిస్తారని చెప్పారు.

కొండ ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్ నిర్మించాలి : సిపిఎం



ప్రజాశక్తి-విజయవాడ : నగర పరిధిలోని కొండ ప్రాంతాల్లో దెబ్బతిని, ప్రమాదకర స్థయిలో ఉన్న రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న 50వ డివిజన్‌లోని రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ నగర కమిషనర్ ధ్యానచంద్రకు సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో స్థానిక ప్రజలతో కలిసి సత్యబాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫ్లోర్‌లీడర్ మాట్లాడుతూ..డివిజన్‌లో పలు అభివృద్ధి పనులతో పాటు రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టాలని పలు సార్లు అధికారులను కోరుతున్నా పట్టించుకోవడం లేదని, ఇప్పటికయినా సత్వరమే రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు. డివిజన్ పరిధిలో మంజూరైన రిటైనింగ్ వాల్స్, గొల్లపాలెం గట్టు కమ్యూనిటీ హాల్ నిర్మాణం, జడ పాపయ్య వీధి సిసి రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని కోరారు. డివిజన్ పరిధిలో ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించి ప్రజలకు రక్షణ కల్పించాలని చెప్పారు. వీటిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్... త్వరితగతిన పరిష్కారం చేపట్టాలని సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జి నాగ, ఏ శ్రీను, సిహెచ్ గోవిందు, వీరమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్‌లో "పియూష్ క్లీనింగ్ వర్కర్స్ ప్రోగ్రాం"

విజయవాడ : రైల్వే స్టేషన్ పరిసరాల్లో "క్లీనింగ్ సోప్ ఫర్ వైజాగ్" సంస్థ ఆధ్వర్యంలో "పీయూష్ క్లీనింగ్ వర్కర్స్ ప్రోగ్రాం"ను సోమవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ ఎండి వసంత్ కుమార్ మాట్లాడుతూ.. ఎవరైనా మీ పరిసరాల్లో లేదా మీరు పనిచేసే ప్రాంతాల్లో సహాయం అమసరమున్న పిల్లలు, కుటుంబాలు కనిపిస్తే తమకు తెలియజేయాలని కోరారు. వారికి సహాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

జగనన్న కాలనీలో వసతులు కల్పించాలని ధర్నా



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ కాలనీవాసులు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీ సమీపంలో జగనన్న కాలనీలో సుమారు 2 వేల మందికి ఇళ్ల స్థలాలు పేదలకు పంపిణీ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం 300 కుటుంబాలు నివాసముంటున్నాయని తెలిపారు. కొండపల్లి నుంచి కాలనీకి మూడు కిలోమీటర్లు దూరంలో ఉన్న ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. రోడ్లు లేక తమ పిల్లల స్కూలుకి వెళ్లాలన్నా, వృద్ధులు, వికలాంగులు బయట తిరగాలన్నా, కార్మికులు రోజువారి పనులకు వెళ్లాలన్నా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కనీసం తాగటానికి మంచినీళ్ల కూడా లేవని రెండు కిలోమీటర్లు వెళ్లి మంచి నీరు తీసుకురావలసి వస్తుందన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో జగనన్న కాలనీని విలీనం చేయాలని కోరారు. ధర్నా అనంతరం కలెక్టర్ లక్ష్మిశాను కలిసి వివరించారు. అధికారులతో మాట్లాడి త్వరలో సమస్యను పరిష్కారిస్తానని కలెక్టర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్,రైతు సంఘం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మద్దతు తెలిపారు ఇంకా కాలనీవాసులు అనేక మంది పాల్గొన్నారు.

శాలి గ్రామ పంచాయతీ విజ్ఞాన యాత్ర

ప్రజాశక్తి-విజయవాడ : కర్ణాటకలోని ఉడిపి జిల్లా శాలి గ్రామ పంచాయతీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ఆఫీసర్లు, ప్రజా ఆరోగ్య సిబ్బంది, వారి విజ్ఞాన యాత్రలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా స్థానిక కమిషనర్ ధ్యానచంద్ర వారికి ఘనంగా స్వాగతం పలికి, నగరపాలకసంస్థ చేపడుతున్న పలు అభివద్ధి పనులను వారికి వివరించారు. వ్యర్థాల నిర్వహణ, డ్రోన్ సర్వేలెన్సు ద్వారా చేస్తున్న పారిశుధ్య నిర్వహణ వారికి వివరించారు. తదుపరి వారు ఫీల్డ్ లో అజిత్ సింగ్ నగర్ లోని ఎక్సెల్ ప్లాంట్, స్క్రాప్ పార్క్, వెహికల్ డిపో, ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో వారు పరిశీలించారు.ఈ సమావేశంలో శాలిగ్రామ పంచాయతీ చీఫ్ ఆఫీసర్ అజయ్ బండార్కర్, సుకన్య శెట్టి, వైస్ ప్రెసిడెంట్ గిరిజ పూరి, చైర్మన్ అనసూయ, విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్ర రావు, వెహికల్ డిపో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకష్ణ నాయక్,శాలిగ్రామ పంచాయతీ బందం పాల్గొన్నారు.



చల్లా కేన్సర్ సెంటర్ ఏర్పాటుకు సన్నాహాలు



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సౌత్ కొరియాకు చెందిన వరల్డ్ స్మార్ట్ సిటీ ఫోరం ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా ప్రకాశం జిల్లా దొనకొండలో 25 ఎకరాల విస్తీర్ణంలో 480 మిలియన్ డాలర్ల వ్యయంతో చన్ జాంగ్ యున్ చల్లా కేన్సర్ సెంటర్‌ను నెలకొల్పనుంది. ఇందులో భాగంగా విజయవాడ గుణదలలోని పార్క్ హయత్ హొటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేన్సర్ సెంటర్ నిర్మాణానికి ఐదు భాగస్వామ్య కంపెనీలతో ఎంవోయులు చేసుకున్నారు. అనంతరం వరల్డ్ స్మార్ట్ సిటీ ఫోరం అధ్యక్షులు పీటర్ చున్ మాట్లాడుతూ చన్ జాంగ్ యున్ క్యాన్సర్ సెంటర్‌ను చెన్నైలో ప్రారంభించామని, అక్కడ వైద్య సేవలు కొనసాగుతు న్నాయని తెలిపారు. కేన్సర్ సెంటర్ విస్తరణలో భాగంగా మెడిసిన్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రారంభించాలనే ఆలోచనలో ఉన్న సమయంలో చల్ల గ్రూప్స్ అధినేత చల్లా ప్రసాద్ సూచన మేరకు తాము రాష్ట్రంలో తమ సేవలను ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రకాశం జిల్లా దొనకొండలో 25 ఎకరాల విస్తీర్ణంలో 480 మిలియన్ డాలర్స్ వ్యయంతో అతిపెద్ద క్యాన్సర్ సెంటర్ను నెలకొల్పనున్నట్లు ఆయన తెలియజేశారు. క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు వలన రాష్ట్రంలో సుమారు 4 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఒమెక్సా బయాలజీస్, ఎమ్ఎసిఈ, చల్లా గ్రూప్, ఐ హెూల్డింగ్ కంపెనీల భాగస్వామ్యంతో క్యాన్సర్ సెంటర్ ను నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఓమెక్సా కంపెనీ ఫౌండర్ డాక్టర్ రాజన్ గార్గ్, ఉపాధ్యక్షుడు సుధీర్ పూర్ మాట్లాడుతూ అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఈ క్యాన్సర్ సెంటర్ ను నిర్మిస్తున్నారని, పేద ప్రజలకు ఈ కేన్సర్ సెంటర్ ఎంతగానో దోహదపడుతుందని వరించారు. సమావేశంలో కన్సోల్ పార్ట్నర్ ఇన్ ఇండియా కంపెనీ ప్రతినిధి గ్యారీ చోప్రా, ఎమ్ ఎ సి ఈ ప్రతినిధి జోసెఫ్ మత్యు తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి కీర్తికి ఎస్‌పిఎ చేయూత!

• కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జిల్లాలోని కొండపల్లి ప్రాంతంలో హస్తకళలు, పర్యాటకరంగ అభివృద్ధికి చేస్తున్న కృషిలో భాగంగా కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ అభివృద్ధిలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్‌పీఏ-విజయవాడ) సంస్థ భాగస్వామ్యానికి చొరవ చూపుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎస్‌పిఎ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంతో పాటు దేశ, విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన కొండపల్లి బొమ్మల ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా, భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించేలా చేపట్టిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ తోరణం (ఆర్చ్) అభివద్ధితో పాటు కొండపల్లిని ఒక మోడల్ గ్రామీణ సజనాత్మక ఆర్థిక కేంద్రంగా మార్చడానికి అవసరమైన ఆర్కిటెక్చర్, ప్లానింగ్‌కు సంబంధించి సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. జిల్లా అధికార యంత్రాంగం, ఎస్‌పీఏ భాగస్వామ్యం కొండపల్లి బొమ్మలకు కొత్త వైభవం తేవడంతో పాటు యువత నేతత్వంలోని కొత్త ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన, బ్రాండింగ్, ఎస్‌హెచ్‌జీ వ్యవస్థాపకత వంటి వాటికి ఉపయోగపడుతుందన్నారు. వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్ (ఓడీపీడీ) కింద కొండపల్లి బొమ్మల కళాకారుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడంతో పాటు ఈ కళను తరతరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు కషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. దీనిపై ఎస్‌పీఏ ప్రతినిధులు స్పందిస్తూ తమ సంస్థ డైరెక్టర్ వారి సలహాలు సూచనలు, మార్గనిర్దేశనం మేరకు నిపుణులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు, సవివర నివేదిక రూపకల్పనకు కషిచేస్తామని తెలిపారు. కొండపల్లి కోటను కూడా పర్యాటకం పరంగా మరింత అభివృద్ధి చేయడంపై చర్చించారు. సమావేశంలో ఎస్‌పీఏ అసిస్టెంట్లు ప్రొఫెసర్లు ఆర్ఎన్ఎస్ మూర్తి, డి.జగత్ కుమారి పాల్గొన్నారు.

యాత్రికులలకు ఇబ్బందుల్లేకుండా చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సముద్ర హారతికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈనెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వీ. విద్యాసాగర్ నాయుడుతో కలిసి మంగినపూడి బీచ్‌ను సందర్శించారు. అక్కడ జరుగుతున్న విద్యుత్ దీపాలు, వాచ్ టవర్లు, బారికేడింగు తదితర ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ కార్తీక పౌర్ణమి రోజు తెల్లవారుజామున సముద్ర హారతి ఇచ్చే వేదిక ఏర్పాట్లు ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా కట్టుదిట్టంగా చేయాలన్నారు. బీచ్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా చెత్తాచెదారాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా వీలైనన్ని చెత్తకుండీలను, పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యం కోసం సంచార మరుగుదొడ్లు ముఖ్యంగా మహిళల కోసం దుస్తులు మార్చుకునే గదులను సజావుగా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పెదపట్నం బీచ్ లో కూడా ప్రమాదాల నివారణకు పడవలు, గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇరువైపులా మూడేసీ చొప్పున మొత్తం 6 వాచ్ టవర్లను, 10 డ్రోన్లను, పబ్లిక్ అడ్రస్ సిస్టం తో సహా ఏర్పాటు చేయాలన్నారు. ఆర్డిఓ స్వాతి, మత్యశాఖ జెడి అయ్యా నాగరాజా, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర్, డిపిఓ డాక్టర్ జె అరుణ, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** ఈనెల 5వ తేదీన కార్తీక పౌర్ణమికి పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.సాయిబాబు తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సుధా ప్రవీణ్ అధ్యక్షతన కార్తీక పౌర్ణమి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 50 వేల మంది భక్తులు వస్తారని అంచనాలతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 72 మంది పోలీస్ బందోబస్తు, 20 బోట్లు, 50 మంది గజ ఈతగాళ్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి వసతి, వైద్య శిబిరం, ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోడూరు ఇంచార్జ్ తహసిల్దార్ సౌజన్య కిరణ్మయి, కోడూరు ఎస్సై చాణిక్య, పాలకాయతిప్ప మెరైన్ ఎస్ఐ పూర్ణ మాధురి వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.


అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్


కేకు కట్ చేస్తున్న దృశ్యం

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : విజయవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకష్ణ జన్మదిన వేడుకలు అవనిగడ్డ టిడిపి మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం ఆరో వార్డులోని వంగవీటి మోహన్ రంగ విగ్రహం వద్ద టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, రాధా రంగ మిత్రమండలి దివ్య యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి రాధాకష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి పుల్లగోరు రాజేంద్ర రావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, కొత్తపేట పిఎసిఎస్ అధ్యక్షులు ఎలవర్తి చిన్న, ఏఎంసి వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్, గుడివాక శివరావు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌తో పన్నుల చెల్లింపు సులభతరం : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : గ్రామ పంచాయతీకి సంబంధించి పన్నులు ఆన్లైన్ ద్వారా చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సులభతరం చేసిందని, ఈ వెసులు బాటును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ పర్విన్ జాహిద్ లతో కలిసి 'స్వర్ణ పంచాయితీ- నిమిషాల్లో పన్నులు చెల్లించండి' పేరుతో రూపొందించిన గోడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సోమవారం నుండి ఆన్లైన్ పద్ధతిలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి చెల్లించే నూతన విధానం ప్రారంభించిందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జె అరుణ, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, సీఐ శ్రీను అధికారులు పాల్గొన్నారు.

ఆలయానికి హుండీల అందజేత

ప్రజాశక్తి - మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నిత్యాన్నదానశాలకు తెనాలికి చెందిన తాడివాక చిన్ని శేషతల్ప సాయి,రమాదేవి కుటుంబ సభ్యులు రెండు హుండీలను ఆలయ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాద రావుకు అందజేశారు. అలాగే కోడూరుకు చెందిన శిద్దినేని వంశీ మణికంఠ, సాయి లక్ష్మి ప్రసన్న కుటుంబ సభ్యులు అన్నదానం ట్రాలీలను అందజేశారు.


దేవాలయానికి హుండీలు అందిస్తున్న దృశ్యం

కొత్త వంగడాలతో 'వరి' సిరులు



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మోంథా తుఫానుతో కొట్టుకుపోయి...రైతులు వేసిన పంట పొట్ట దశలో వర్షార్పణమైందని గగ్గోలు పెడుతున్న ఈ తరుణంలో గుడ్లవల్లేరు మండలంలో కొందరు రైతులు వరి సాగులో లాభాలను ఆర్జించి పలువురు రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వారిలో కవుతరం కు చెందిన వల్లభనేని బాబూరావు, వడ్లమన్నాడుకు చెందిన శేషం వెంకటేశ్వరరావు పలువురు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వరి సాగులో వచ్చిన తుఫానును తట్టుకుని మొక్కవోని దీక్షతో లాభాల బాటలో ఈ రైతులు ఉన్నారు. గుడ్లవల్లేరు మండలంలోని కౌతవరంకు చెందిన వల్లభనేని బాబూరావు అత్యధిక వరి దిగుబడులు సాధించారు. తుపానుకు వచ్చే ఈదురు గాలులకు నేలకు వాలనటువంటి కేఎన్ఎమ్ 12368వరి రకం విత్తనాన్ని ఈ రైతు పండించారు. ఈ రకం ఎక్కువ దిగుబడులు ఇస్తుందని చెప్పటంతో ఈ విత్తనాన్ని వేసి...అత్యధిక వరి సిరులు పండించారు. వడ్లమన్నాడుకు చెందిన శేషం వెంకటేశ్వరరావు అనే రైతు తన పొలంలో 1310రకం విత్తనాన్ని వేసి అత్యంత తక్కువ కాలంలో ఎక్కువ వరిని పండించారు.

40 బస్తాలు పండించాం

శేషం వెంకటేశ్వరరావు, వడ్లమన్నాడు రైతు, గుడ్లవల్లేరు మండలం



ఎకరానికి 35 నుంచి 40 బస్తాల వరి పండించాం. అలా 17ఎకరాల్లో పంట దిగుబడులు వచ్చాయి. 1310వరి రకం సాగు చేస్తే....అధిక దిగుబడులు వచ్చాయి. 145 రోజుల్లో పండించాం. అందుకే ఈ విత్తనాన్ని సాగు చేశాం. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు ఈ విత్తనాన్ని వేయటంతో తుఫానుకు కూడా వరి పైరు నేలకు వాలలేదు.

తుఫానుకు వరి పడలేదు

వల్లభనేని బాబూరావు, కౌతవరం రైతు, గుడ్లవల్లేరు మండలం)



మా పొలంలో కేఎన్ ఎమ్ 12368వరి రకం సాగు చేస్తే తుఫానుకు పడలేదు. ఈ విత్తనాన్ని గుడ్లవల్లేరుకు చెందిన నాదెళ్ల వెంకట్రావు నుంచి కొనుగోలు చేశాం. 12 ఎకరాల్లో సాగుచేశాను. బీపీటీలో ఇదొక రకంగా చెప్పవచ్చు. వరికోత యంత్రంతో కోయించటంతో ఖర్చులు కూడా ఆదా అయ్యాయి.

జూనోటిక్ వ్యాధులపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని అత్కూరు స్వర్ణభారత్ ట్రస్టు ప్రాంగణంలో ప్రపంచ ఏక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జూనోటిక్ వ్యాధులపై సమాజ అవగాహన విస్తరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమం వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం పశువైద్య సూక్ష్మజీవ శాస్త్ర విభాగం, ఎన్.టి.ఆర్. పశువైద్య కళాశాల, గన్నవరం, జాతీయ సాంక్రమిక వ్యాధుల నియంత్రణ సంస్థ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశువైద్య సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ప్రముఖులు డా. పి. ఆనంద కుమార్ ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జూనోటిక్ వ్యాధులు జంతువుల నుండి మానవులకు సంక్రమించే ప్రముఖ అంటువ్యాధులు అని, రేబీస్ వంటి వ్యాధులను టీకాల ద్వారా నివారించవచ్చని వివరించారు. జంతువులతో మనిషికి గల సన్నిహిత సంబంధం కారణంగా ఈ వ్యాధులు ప్రపంచవ్యాప్త ప్రజారోగ్య సవాలుగా మారినందున, వాటిని నిలువరించడానికి సమర్థవంతమైన ప్రజారోగ్య వ్యూహాలు అత్యవసరమని ఆయన నొక్కి చెప్పారు. జంతువులపట్ల అనవసరమైన భయం, కళంకాన్ని తొలగించడానికి ఈ వ్యాధుల గురించి ప్రజలలో అవగాహన పెంచడం చాలా ముఖ్యమని అన్నారు. ఈ సదస్సుకు సుమారు 70 మంది పాడిపశువుల రైతులు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా. జితేంద్ర కుమార్, సహాయక ప్రొఫెసర్ డా. పి. శిరీష్, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డా. పి. ఆనంద కుమార్



ఆకట్టుకున్న కూచిపూడి నాట్య ప్రదర్శనలు

ప్రజాశక్తి - మొవ్వ : ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు కూచిపూడి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కూచిపూడి నాట్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య కళా పీఠం విద్యార్థులతోపాటు హైదరాబాద్, కాకినాడ కు చెందిన విద్యార్థులు సైతం నాట్యం చేయాలని ప్రదర్శించారు. చాగంటి కోటేశ్వరరావు మనుమరాలు శ్రీకరి(కాకినాడ) ప్రదర్శించిన రామాయణ శబ్దం ప్రదర్శించి అబ్బురపరిచింది. భస్మాసురునిగా జల్లూరి శరణ్య, మోహినిగా ముళ్ళపూడి ఈశ్వరి, శివునిగా నూరుకుర్తియశ్రీ,, విష్ణుమూర్తిగా పేరచరిత శ్రీ, లక్ష్మీదేవిగా పాగోలు తపస్విని, పార్వతిగా మోతుకూరి భువన లతోపాటు పలువురు ప్రమదగణాలు, చెలికత్తెలు గా నర్తించారు. హైదరాబాద్ విద్యార్థిని లలిత తక్కువేమి మనకు,మండూకశబ్దం, జయ జయ దుర్గే, తాండవ గణపతి, చెలియరో నేనేమి జావళి, కూచిపూడి ప్రాశస్త్యం అంశాలను ప్రదర్శించారు, వీరందరినీ అతిథులు సత్కరించారు.



కరాటే పోటీల్లో 'నవభారత్' విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-ఉంగుటూరు - (గన్నవరం) : విజయవాడలో జరిగిన అస్మాకప్ నేషనల్ ఓపెన్ కుంగ్‌ఫు, కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో గన్నవరం మండలం ముస్తాబాద్ నవభారత్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన ఇచ్చి 15 పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ షేక్ ఇమామ్ తెలిపారు. పోటీలలో పాఠశాల నుండి పాల్గొన్న విద్యార్థులు 4 వెండి పతకాలు 11 కాంస్య పతకాలు సాధించారన్నారు. వెండిపతకాలను విద్యార్థులు, హనీ, సుమశ్రీ, సౌమ్యశ్రీ, సోఫియా సాధించారన్నారు. అలాగే కాంస్య పతకాలను విద్యార్థులు మాన్విత, లక్ష్మి, దివ్య, రేష్మ, షేక్ మున్నాఫ్, మనోజ్, మెర్సీ, మేము, సుకీర్త, రెజీనా, బెన్నీ, సఫ్రీన్, స్నేహలత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షేక్ జఖీరా సుల్తానా, లూఫాస్ పాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని పెద్ద ఆవుటపల్లి గ్రామంలోని సెయింట్ జార్జ్ ఆర్సియం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఉంగుటూరు మండల విద్యాశాఖ అధికారి జే. సాంబశివరావు ముఖ్యాతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రతిమ శ్యామల అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథి ఎంఇఓ సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థులలో విజ్ఞానం, వైజ్ఞానిక నైపుణ్యం పెంపొందడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. గన్నవరం ఏఎంసి వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, సిబిఎఫ్ ఫోరం వైస్ ప్రెసిడెంట్ కలపాల కిరణ్, పెద్ద ఆవుటపల్లి పిఎసిఎస్ చైర్మన్ ఆళ్ల చిరంజీవి మల్లికార్జున రావు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.

లయన్స్‌ విస్తృత సేవలందించాలి




ప్రజాశక్తి-మైలవరం : లయనిజం ద్వారా విస్తృతంగా సేవలందించాలని లయన్‌ 316డి జిల్లా గవర్నర్‌ వివిపిఎస్‌ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణా జిల్లా, లయన్‌ సెకండ్‌ క్యాబినెట్‌ సమావేశం ఆదివారం రాత్రి స్థానిక ఎస్వీఎస్‌ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ లయ నిజం అంటేనే సేవ అని, ఆ సేవ ద్వారానే గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిఎంసిసి దామర్ల శ్రీ శాంతి, జిల్లా ఫస్ట్‌ గవర్నర్‌ ఎన్‌విపిఎస్‌ ప్రసాద్‌, సెకండ్‌ వైస్‌ గవర్నర్‌ సిహెచ్‌ శ్రీనివాస్‌ రెడ్డి, జిల్లా క్యాబినెట్‌ మెంబర్‌ సిహెచ్‌ బాలగోపాల్‌ రెడ్డి, జెడ్‌సి తిరుమల శెట్టి శ్రీధర్‌, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: రైతుల సంక్షేమమే లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లును పూర్తి చేసిందని రెడ్డిగూడెం పిఎసిఎస్‌ అధ్యక్షుడు ఉయ్యూరు సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని ప్రధాన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని తెలిపారు. రెడ్డిగూడెం, నాగులూరు, రంగాపురం కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు పూర్తయ్యాయని, రైతులు తమ ధాన్యాన్ని సమీప కేంద్రాల్లో విక్రయించుకోవాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా పిఎసిసిఎస్‌ సిబ్బంది కృషి చేస్తుందని తెలిపారు.

రైతుల సమక్షంలోనే భూ సర్వే చేయాలి : వైసిపి

ప్రజాశక్తి-వీరులపాడు : రైల్వే లైన్‌ ఏర్పాటుకు తీసుకునే భూములకు రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించి నష్ట పరిహారం అందజేయాలని వైసిపి రైతు విభాగం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. ఈ మేరకు సోమవారం వీరులపాడు మండలం జుజ్జూరు తహశీల్దార్‌ పి రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ వీరులపాడు మండలంలోని పెద్దాపురం, అల్లూరు జుజ్జూరు, చెన్నారావు పాలెం, నరసింహారావు పాలెం గ్రామాల్లో నూతనంగా రైల్వే లైన్‌ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, రైల్వే లైన్‌ ఏర్పాటు సందర్భంగా రైతుల సమక్షంలో కొలతల నిర్వహించకుండా అధికారులు ఏకపక్షంగా సర్వే చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక పంపడం సరికాదన్నారు. భూములు కోల్పోతున్న రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించి నష్ట పరిహారం అందించాలని డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కోటేరు ముత్తారెడ్డి, ఆవుల రమేష్‌ బాబు, పత్తిపాటి మల్లికార్జునరావు, షేక్‌ నాగుల్‌ మీరా, రామావత్‌ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయురాలికి సర్వీస్‌ రిజిస్టర్‌ అందజేత

ప్రజాశక్తి-విస్సన్నపేట : విసన్నపేట మండలం నర్సాపురం గ్రామం జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌.శోభాలత చేతుల మీదగా సోమవారం నూతన ఉపాధ్యాయురాలు దీప్తికి యుటిఎఫ్‌ విస్సన్నపేట సహకారంతో సర్వీస్‌ రిజిస్టర్‌ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్‌ మండల ప్రధాన కార్యదర్శి ఎ.మురళీకృష్ణ, ఈ నాగేశ్వరరావు, వి రవి, ఎన్‌ అనురాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-విస్సన్నపేట : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్‌ మంజూరు చేయాలని డిమాండ్‌ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పింఛన్‌ దారులు సోమవారం విస్సన్నపేట ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ.. అర్హత కలిగి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు పెన్షన్‌ నమోదు చేసుకోవడానికి సచివాలయం చుట్టూ తిరుగుతూ అవస్థలు పడుతున్నారని తెలిపారు. అర్హత ఉండి పింఛన్‌ రాకపోవడంతో పెన్షన్‌ దారులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి అర్హులందరికీ పింఛన్‌ మంజూరు చేయాలని డిమాండ్‌ చేశారు. అనంతరం ఎంపీడీవో చిన్న రాట్నాలుకు వినతి పత్రం అందజేశారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం, పులిబల్ల ఏడుకొండలు, వినుకొండ రంగా రాణి, గద్దల రామకృష్ణ, ఆడిమల్లి కిషోర్‌, జ్యోతి, సామాజిక కార్యకర్త బోట్ల శివ సత్యనారాయణ, పెన్షన్‌ దారులు పాల్గొన్నారు.



రైతులకు నష్టపరిహారం అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని సాయి తిరుమల కోల్డ్‌స్టోరేజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన 207 మంది రైతులకు సోమవారం రూ.10.5 కోట్లు నష్టపరిహారం అందజేశారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌ (తాతయ్య) కషితో కోల్డ్‌స్టోరేజ్‌ యాజమాన్యం నుంచి నష్టపరిహారం అందజేసింది. ఇన్సూరెన్స్‌ రిన్యువల్‌ చేయకపోయినప్పటికీ, కోల్డ్‌స్టోరేజ్‌ యాజమాన్యం స్వయంగా ప్రతి రైతుకీ నష్టపరిహారం అందించడం విశేషం. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్‌ చైర్మన్‌ రంగాపురం రాఘవేంద్ర, జగ్గయ్యపేట సర్కిల్‌ ఇన్స్పెక్టర్‌ పి వెంకటేశ్వర్లు, కష్ణ ఫార్మసీ సొసైటీ ప్రెసిడెంట్‌ యానాల గోపీచంద్‌, రైతులు పాల్గొన్నారు.

జోగి రమేష్‌ అరెస్ట్‌కు ఖండన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్‌ అరెస్టు అక్రమమని వైసిపి ఎస్‌సి సెల్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్‌ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో బాగంగానే జోగి రమేష్‌ను అరెస్టు చేశారని తెలిపారు. ఇది ప్రజాస్వామ్య సూత్రాలకు, రాజ్యాంగ విలువలకు వ్యతిరేకమన్నారు. తక్షణమే జోగి రమేష్‌ను విడుదల చేయాలని డిమాండ్‌ చేశారు.


జిల్లా స్థాయి క్రీడలకు శ్రావ్య ఎంపిక



ప్రజాశక్తి-గంపలగూడెం: జిల్లా క్రీడా పోటీలకు తోటమూలకు చెందిన శ్రీనిధి స్కూల్‌ విద్యార్థిని బంకా శ్రావ్య ఎంపికైనట్లు ఆ పాఠశాల ఉపాధ్యాయుడు నాగరాజు తెలిపారు. ఇటీవల విస్సన్నపేట డివిజన్‌ స్థాయిలో (ఎస్‌జిఎఫ్‌ఐ) సెలక్షన్‌లో శ్రావ్య కోకో క్రీడకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 5న గుడివాడలో జరగనున్న జిల్లా స్థాయి కోకో క్రీడలో పాల్గొన్నట్లు వివరించారు.

రైతులను ఆదుకోవాలి : కాంగ్రెస్‌

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన పంట పొలాలను జిల్లా కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్‌, చిలుకూరు గ్రామ సర్పంచ్‌ గొంది సురేష్‌ సోమవారం పరిశీలించారు. ఇబ్రహీంపట్నం మండలంలో చిలుకూరు, దాములూరులో పర్యటించి దెబ్బతిన్న వరి, ప్రత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాను ధాటికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వెంటనే వారికీ నష్ట పరిహారం ఒక ఎకరాకు రూ.30 వేల రూపాయలు



చెల్లించాలని బొర్రా కిరణ్‌ డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో అక్కల ప్రసాద్‌, చెరుకు ఆనందరావు, సిమ్మసర్తి శ్రీనివాస్‌, బొజ్జగాని మురళీకష్ణ, యలమంచిలి కోటేశ్వరరావు, ఎం లింగరాజు పాల్గొన్నారు.



విద్యార్థినికి సత్కారం

ప్రజాశక్తి- నందిగామ : కోనాయపాలెం గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థి వల్లపు అరవింద్‌ నవంబర్‌ 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న మాక్‌ అసెంబ్లీలో పాల్గొనుటకు ఎంపిక కావడం గర్వకారణమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. సోమవారం కూటమి నాయకులు కలిసి అరవింద్‌ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంఎల్‌ఎ తెలిపారు.



మచిలీపట్నం ఎంపిగా పోటీచేస్తా? - పంతగాని రమేష్‌

ప్రజాశక్తి - రెడ్డిగూడెం 2029లో మచిలీపట్నం పార్లమెంట్‌ స్థానానికి ఎంపిగా పోటీ చేస్తానని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పంతగాని రమేష్‌ తెలిపారు. రెడ్డి గూడెం మండలం అన్నేరావుపేట (సీతారాం పురం) గ్రామంలో దగాని వేణుబాబు ఆధ్వర్యంలో మాలల ఆత్మీయ సమావేశం జరిగింది. ముంగా జయరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పంతగాని రమేష్‌ మాట్లాడుతూ రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి మాలల సత్తా చాటాలన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేయాలని, ప్రభుత్వాలు తమ నిర్ణయాన్ని మార్చుకునే వరకు పోరాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బల్లి డేవిడ్‌ రాజు, దార్ల సురేష్‌, కవి విజయరావు, పాల్గొన్నారు.



సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : సిఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ప్రభుత్వ విప్‌, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 37 మంది లబ్ధిదారులకు రూ.24 లక్షల 17 వేల 420 రూపాయల చెక్కులను స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో నందిగామ మున్సిపల్‌ చైర్పర్సన్‌ మండవ కష్ణకుమారి , కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలకు ఐరన్‌ గ్రిల్స్‌ ఏర్పాటు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం గానుగపాడులో నిర్మించిన నూతన జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల భవనానికి పాఠశాల పూర్వ ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం.రాంప్రదీప్‌ సౌజన్యంతో ఐరన్‌ గ్రిల్స్‌ను ఏర్పాటు చేశారు. పాఠశాల భద్రత కోసం రూ.25 వేల వ్యయంతో రాంప్రదీప్‌ ఐరన్‌ గ్రిల్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు షేక్‌ బాబా సాహెబ్‌ తెలిపారు. పాఠశాల అభివృద్ధికి రాంప్రదీప్‌ గత ఎనిమిదేళ్లుగా కృషి చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

కక్ష సాధింపుతోనే జోగి రమేష్‌ అరెస్టు: వైసిపి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : చంద్రబాబు నాయుడు, లోకేష్‌ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మాజీ మంత్రి జోగి రమేష్‌ను పోలీసులు అరెస్టు చేశారని వైసిపి రెడ్డిగూడెం మండల అధ్యక్షులు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం రెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, వాటిని కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి తప్పుడు అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు.

కార్మికహితం కోసం బిఎంఎస్‌ కృషి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: భారతీయ గ్రామీణ డాక్‌ కర్మచారి సంగ్‌ మొదటి ద్వై వార్షిక మహాసభ జగ్గయ్యపేట సబ్‌ పోస్టాఫీసులో పోస్ట్‌మాన్‌ అండ్‌ ఎంటిఎస్‌ సర్కిల్‌ సెక్రటరీ పీవీ వసంతరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజ సంక్షేమం, కార్మికహితం కోసం బిఎంఎస్‌ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ మజ్దూర్‌ సంఘ రాష్ట్ర అధ్యక్షులు రఘురాం, డిప్యూటీ జనరల్‌ సెక్రటరీ, ఏపీ సర్కిల్‌ సెక్రటరీ సిహెచ్‌ వెంకయ్య, బీజేపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంచార్జ్‌ మన్నే శ్రీనివాసరావు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - తిరువూరు : బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన సోమవారం తిరువూరులో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. గంపలగూడెం మండలం కనుమూరు గ్రామానికి చెందిన యార్లగడ్డ రోశమ్మ (84) మల్లెల గ్రామంలో ఉంటున్న కొడుకు వద్దకు వెళ్లేందుకు ఆమె తిరువూరు ఆర్‌టిసి బస్సులో వచ్చింది. తిరువూరు జైభావి సెంటర్‌లో దిగి రోడ్డు దాటుతుండగా అదే బస్సు ఢీకొనడంతో ఆమె మృతి చెందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

ఘనంగా తెప్పోత్సవం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : స్థానిక కాలేఖాన్ పేటలోని వేంచేసి ఉన్న రసలింగేశ్వర స్వామి దేవాలయం నుండి పాండురంగ ఉత్సవాలు సందర్భంగా తెప్పోత్సవ వేడుకలను సోమవారం నాగులేరు కాలువ(మంచినీళ్ల కాలవ) వద్ద ప్రారంభించారు. పాండురంగని స్వామి కాలువలో అంగరంగ వైభవంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, జనసేన పార్టీ నాయకులు, ఉమ్మడి కృష్ణాజిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకుడు ఫణి కిరణ్ పూజారి, అంబటిపూడి మల్లికార్జున శర్మ, టేకు నరసింహం పాల్గొని స్వామి సేవలో తరించారు. పాండురంగ దేవాలయ అర్చకులు, ఆలయ కమిటీ అధ్యక్షులు అనుమకొండ రామకృష్ణారావు (కృష్ణ) కార్యదర్శ కురేటి మహేష్, కోశాధికారి ఆరెపు వెంకటేశ్వ రరావు, చలమలశెట్టి కష్ణార్జునరావు (సాయిబాబా దేవాలయం), భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పవిత్ర మాలలను తీసుకువస్తున్న ఆలయ ఈవో గోపాలరావు, కమిటీ సభ్యులు

పవిత్రోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : పాటిమీద జగన్నాధపురంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వార్షిక పవిత్రోత్సవ మహోత్సవాలు రెండో తేదీన ప్రారంభంకాగా శ్రీరంగం నుండి వచ్చిన పవిత్రమాలలు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివప్రసాద్ (చిట్టిబాబు), దేవస్థానం ఈ.ఓ. కందుల వేణుగో పాలరావు, కమిటీ సభ్యులు చేతుల మీదగా దేవస్థానం చుట్టూ ప్రదక్షణ గావించి స్వామివారికి సమర్పించారు. అనంతరం రక్షాబంధనం మత్స్యం గ్రహణ హోమం వంటి కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చక స్వామి వేదాంతం అప్పలాచార్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు నిమ్మగడ్డ కష్ణారావు, చందు శ్రీనివాస రావు, పి. రాజేశ్వరరావు, వేదాంతం కష్ణ వేణి, కొడాలి విజయ లక్ష్మి పాల్గొన్నారు.

గంగానమ్మ దేవస్థాన శిఖర ప్రతిష్ట

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : దశాబ్దాల చరిత్ర కలిగిన గుడ్లవల్లేరు శ్రీ గంగానమ్మ దేవస్థాన శిఖర ప్రతిష్ట సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి బోనాల్ని అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ అభివద్ధి కమిటీ నిర్వాహకులు ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొసరాజు బాపయ్యచౌదరి, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ అర్బన్ బ్యాంక్‌కు ఎన్నికలు నిర్వహించాలి

ప్రజాశక్తి - గుడివాడ : ది గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు సత్వరమే ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్దానిక సుందరయ్య భవన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన బ్యాంకుకు కమిటీ లేకపోవడంతో వెలవెల బోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పిఎసిఎస్‌లకు కమిటీలు వేశారన్నారు. ఇటీవల మచిలీపట్నం అర్బన్ బ్యాంకుకు ఎన్నికలు జరిగాయ న్నారు. మరి గుడివాడ అర్బన్ బ్యాంకుకు ఎన్నికలు నిర్వహించకపోవడాన్ని, రాజకీయ వైరుధ్యాల కారణమని ప్రజలు భావిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల నాయకుడు రేపాని కొండ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి ప్రపంచ వ్యాప్త గుర్తింపుకు కృషి : విసి



ప్రజాశక్తి - మొవ్వ : రాజమహేంద్రవరంలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని తనకున్న అనుభవంతో ప్రపంచవ్యాప్త గుర్తింపు తెస్తానని ఆ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య డి మునిరత్నంనాయుడు పేర్కొన్నారు. గత నెల 23వ తారీఖున విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన మునిరత్నం నాయుడు తొలిసారిగా సోమవారం కృష్ణా జిల్లాలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య పీఠానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సభా మందిరంలో విలేకరులతో మాట్లాడుతూ 2025 -26 విద్యా సంవత్సరానికి కూచిపూడి నాట్య కళాపీఠంలో గతంలో మాదిరిగానే తరగతుల నిర్వహణకు ఇచ్చిన నోటిఫికేషన్.కు స్పందన పెరిగి దరఖాస్తులు దాఖలు చేసుకుంటున్నారని వివరించారు. గతంలో ఎంపిఏ కోర్సుకి 12 వేల రూపాయలు రుసుముకాగా దానిని విద్యార్థుల సౌలభ్యం కోసం ఐదువేల రూపాయలకే పరిమితం చేసినట్లు ప్రకటించారు. 2006, 2009 సంవత్సరంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యోత్వరలో నిర్వహించడానికి తగు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో 15 సంవత్సరాల పాటు మండల వెంకట కష్ణారావు అంతర్జా తీయ తెలుగు అకాడమీ సంచాలకులుగా పనిచేసిన అనుభవంతో నాట్యాన్ని, సంగీతాన్ని, తెలుగు భాషను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కషి తలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు ఓఎస్‌డి ఆచార్య వి నిరీక్షణ బాబు, ప్రధానాచార్యులు (పూర్తి అదనపు బాధ్యతలు) డాక్టర్ ఎం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింత రవి బాలకష్ణ పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కమిటీ సమావేశం జరిగింది. తన ఛాంబర్ లో ఆయన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకష్ణయ్యతో కలిసి జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను కమిటీ సభ్యులతో చర్చించారు. వైద్య పరీక్షల కోసం ఏఆర్టీ సెంటర్లకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉన్న లేబరేటరీలు, చికిత్స, కౌన్సిలింగ్ సెంటర్లు, ఇతర సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు యాంటీరెట్రోవైరల్ థెరపీ (ఏఆర్టీ) చికిత్స క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇతరులకు వైరస్ వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చని తెలిపారు. ఈ చికిత్స రక్తంలో వైరస్ స్థాయిని తగ్గిస్తుందని, రోగనిరోధక శక్తిని కాపాడటంతో పాటు వైరస్ వ్యాప్తి చెందకుండా నిరోధిస్తుందన్నారు. బాధితులు క్రమం తప్పకుండా ఏఆర్టీ మందులు వాడే విధంగా సంబంధిత వైద్యాధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలని సూచించారు. మచిలీపట్నంలో ఏఆర్టి సెంటర్ ఆధునీకరించారని, అయితే గుడివాడలోని ఏఆర్టి సెంటర్‌కు సరియైన భవనం లేదని, ఇతర సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ను కోరగా, అందుకు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కామేశ్వర ప్రసాద్, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శేషు, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ఏ వెంకట్రావు, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ప్రధానోపాధ్యాయుడికి సన్మానం



ప్రజాశక్తి - గుడివాడ : స్దానిక ఎజికే పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిసిపాటి అనంత శాస్త్రి 100వ పుట్టినరోజు వేడుకలను ఏజికె పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. వివిధ హోదాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు విద్య నేర్పిన గురువు శత పుట్టినరోజు సందర్భంగా సోమవారం స్దానిక గౌరీశంకర పురంలోని ఆయన స్వగృహంలో గురువు అనంత శాస్త్రి దంపతులను ఘనంగా సత్కరించారు. వేలాదిమంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించడంలో అనంతశాస్త్రి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా ఏజికే పాఠశాల పూర్వ విద్యార్థులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ పాఠశాల చైర్మన్ చోడవరపు విజయ్ కుమార్, ఏజికె పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రంగనాథ్‌కు పలువురు అభినందనలు

ప్రజాశక్తి-కంకిపాడు : కానూరు బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి ఆనంతకుమారి అధ్యక్షతన డైరెక్టర్‌గా అంగర రంగనాథ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్(నాగబాబు), మురారి నాగ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



పులిగడ్డలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ గ్రామ పంచాయతీలో సూపర్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కృష్ణా నదికి సంబంధించిన వరదల కారణంగా, మొంథా తుఫాను కారణంగా పంచాయతీ పరిధిలోని పాతకోట, రేగులంక, పల్లెపాలెం గ్రామాల్లో రహదారులన్నీ బురద నీటితో నిండిపోగా పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రహదారులను పరిశుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించి శానిటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





కళాకారులను సన్మానిస్తున్న దృశ్యం

కళాకారులకు సన్మానం

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక ఎన్‌టిఆర్ కళావేదిక నిర్వాహకులు బోలెం రామారావు ఆధ్వర్యంలో పలువురు కళాకారులను సోమ వారం సన్మానించారు. సన్మానగ్రహీతలు ఈ టీవీ పాడుతాతీయగా ఫేం హార్మోనిస్ట్ టి.రాజబాబు, హార్మోనిస్ట్ డాక్టర్ దసిక రమేష్, హార్మోనిస్ట్ ముత్యాల ఏసుబాబు, చంద్రమతి పాత్రధారిణి రాణిలను కళావేదిక తరపున శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి మెమొంటాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముమ్మనేని సన్నీబాబు, ఉప్పల సాంబశివరావు, దాసి సీతారామ రాజు కళాకారులు రామ్మోహన్, మాతంగి రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.



హంసలదీవిని సందర్శించిన చాగంటి

ప్రజాశక్తి-కోడూరు : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దివిసీమ ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా సోమవారం కోడూరు మండలంలోని ప్రముఖ పర్యాటక పుణ్యక్షేత్రం, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన హంసలదీవి క్షేత్రాన్ని చాగంటి కోటేశ్వరరావు దాదాపు 250 మందికి పైగా శిష్య బందంతో దర్శించుకున్నారు. ఆయనకు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, కూటమి నాయకులు స్వాగతం పలికారు. హంసలదీవి సాగర తే సాగర తీరం వద్ద పుణ్యస్నానం ఆచరించి ప్రత్యేక పూజలు చేశారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సోమవారం మధ్యాహ్నం అవనిగడ్డ లోని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ స్వగహానికి విచ్చేశారు. దివిసీమలోని పురాతన పుణ్యక్షేత్రాలను సందర్శించి, ఆయా క్షేత్రాల ప్రాసిస్త్యం పెంచారని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కుటుంబ సమేతంగా చాగంటి ఆశీస్సులు అందుకొని సత్కరించి దేశ భాషలందు తెలుగు లెస్స పుస్తకం బహుకరించారు

నేడు గుడ్లవల్లేరులో యువజనోత్సవాలు



ముస్తాబైన కళాశాల

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఏపీ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ స్టెప్ కృషి వారు 2025 జిల్లా స్థాయి యువజనోత్సవాలను మంగళవారం ఉదయం 10 గంటల నుంచి గుడ్లవల్లేరు ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో నిర్వహించ నున్నట్లు జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాసరావు సోమవారం విలేకరులకు తెలిపారు. జానపద నత్యం (సమూహం), జానపద గీతం (సమూహం), స్టోరీ రైటింగ్(హిందీ, ఇంగ్లీషు, తెలుగు), పొయిట్రీ(హిందీ, ఇంగ్లీషు, తెలుగు), పెయింటింగ్, ప్రకటన (హిందీ/ఇంగ్లీష్ మాత్రమే), సైన్స్ ఎగ్జిబిషన్(గ్రూప్) పోటీలను నిర్వహించనున్నామని చెప్పారు.

ప్రజాశక్తి

8 జిల్లా వార్తలు

మంగళవారం 4 నవంబర్ 2025

ఎన్‌టిఆర్ జిల్లా

రైతులకు పరిహారం అందేలా చర్యలు : లక్ష్మీశ



ప్రజాశక్తి-కంచికచర్ల : మొంథా తుఫాన్‌కు దెబ్బ తిన్న పంట వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేసి రైతులకు పంట నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ అన్నారు. మొంథా తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. సోమవారం సాయంత్రం మండలంలోని కీసర, సైదాపురం గ్రామాల్లో తుఫాన్ కు తడిసి దెబ్బతిన్న పత్తి పొలాలను, తడిసి గుల్లగా మారిన పత్తిని, పరిటాల గ్రామంలో ఈదురు గాలులు, భారీ వర్షానికి నేల వాలిన వరి పొలాలను పరిశీలించారు. పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి పంట సాగు చేసిన రైతులు దళారులకు అమ్మి నష్టపోవద్దన్నారు. సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. రైతు సేవాకేంద్రాల్లో పత్తి కొనుగోలుకు సంబంధించి రిజిస్ట్రేషన్ జరుగుతుందని, త్వరలోనే కంచికచర్ల మార్కెట్ యార్డ్‌లో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం అవుతుందని, నాణ్యమైన పత్తిని క్వింటాల్కు 8118 రూపాయల మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రైతులు అధైర్య పడవద్దని, రైతు సేవా కేంద్రాల్లో రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకుని, పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు. పంట నష్టం వివరాలు సైతం సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నామన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ కే. బాలకృష్ణ, వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాసరావు తాసిల్దార్ నరసింహారావు, ఎంపీడీవో డి. వెంకటేశ్వరరావు, వ్యవసాయాధికారి కే. విజయ్ కుమార్, అగ్రికల్చరల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో 124 ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ : "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని సోమవారం పోలీసు కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించారు. ఆయా ప్రాంతాల నుంచి విచ్చేసిన బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 124 ఫిర్యాదులను డిసిపి ఎబిటిఎస్ ఉదయారాణి స్వీకరించారు. బాధిత ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలతో డిసిపి మాట్లాడారు. సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాదాలకు, నగదు లావాదేవీలకు సంబంధించి 70, కుటుంబ కలహాలకు సంబంధించి 10, కొట్లాటకు సంబంధించి 1, మోసాలకు సంబంధించి 4, మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి 14, దొంగతనాలకు సంబంధించి 3, ఇతర సంఘటనలకు సంబంధించినవి 22, మొత్తం 124 ఫిర్యాదులను స్వీకరించడం జరిగినది.

వీనులవిందుగా సంగీత విభావరి



విజయవాడ : స్థానిక ప్రముఖ సంగీత సంస్థ శ్రీధర్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి గాంధీనగర్ ఆశిష్ స్టుడియోలో "కన్నులతో చూసేది గురువా" మకుటంతో తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి వీనుల విందుగా సాగింది. ప్రముఖ ఔత్సాహిక గాయనీ గాయకులు జి.మంగరాజు (సంస్థ వ్యవస్థాపకులు, టీం లీడర్), "లలిత కళా సామ్రాట్" టి.శ్రీనివాసరెడ్డి, వెంకటేష్, సీతాదేవి, మల్లేశ్వరి బొబ్బిలి, డాక్టర్ ప్రశాంతి గోవాడ, జి.మల్లేశ్వరి, టి.దీప్తి, మున్నాభాయ్, వసంత్ కుమార్, వెంకటేష్, ఎ.జయప్రభ, రాంబాబు, మల్లేశ్వరరావు, తదితరులు వివిధ సినిమాల్లోని సోలో, డ్యూయెట్ హిట్ సాంగ్స్ పాడి ప్రేక్షకుల్ని అలరించారు. కె. డేవిడ్ రాజ్, డా. పరుచూరి విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సూర్య ట్రాక్స్ గాయనీ గాయకులకు ఎంతగానో సహకరించింది.

ఆకట్టుకున్న ఘంటసాల స్వరాంజలి



విజయవాడ : పద్మశ్రీ ఘంటసాల స్వరాంజలి (ఒంగోలు) వారు గాంధీనగర్ కౌతా పూర్ణానంద కళావేదికపై సోమవారం రాత్రి నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. నాగేశ్వరమ్మ (టీం లీడర్), లక్ష్మీప్రసన్న, సుమలత, వెంకట్, శ్యామసుందర్, మనోహర్ తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు పాడిన ఆయా సినిమాల్లోని సోలో, డ్యూయెట్ హిట్ సాంగ్స్ ప్రేక్షకుల్ని ఆనందపరిచాయి. లక్ష్మీ ప్రసన్న, మనోహర్ లకు నిర్వాహకులు సన్మానం చేశారు. కార్యక్రమాన్ని చిట్టిబాబు సమన్వయపరిచారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు



విజయవాడ : విజిలెన్స్ అవేర్నెస్ వీక్ సందర్భంగా పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా నున్న వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు "అవినీతి రహిత సమాజం కోసం భావితరాల బాధ్యత" అనే అంశంపై సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరపనేని రవి ప్రసాద్, పవర్ గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా నున్న జేయిఎస్ రమేష్ బాబు పాల్గొన్నారు.

జాన్ వెస్లీకి పిహెచ్‌డి ప్రదానం



ప్రజాశక్తి-మైలవరం : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకులుగా పనిచేస్తున్న చప్పిడి జాన్ వెస్లీకి పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెల్లూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విశ్వవిద్యాలయంలో డీప్ లెర్నింగ్ బేస్డ్ అనిమల్ డి టెన్షన్ మోడల్స్ ఫర్ ఛాలెంజింగ్ అవుట్డోర్ ఎన్విరాన్మెంట్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు పిహెచ్‌డిని ప్రదానం చేశారన్నారు. ఈ పరిశోధన డాక్టర్ దివ్య సుందరం విట్ ఏపీ యూనివర్సిటీ వారి పర్యవేక్షణలో జరిగిందన్నారు. ఈ పరిశోధనలో సంక్లిష్టమైన బహిరంగ వాతావరణంలో అడవి జంతువుల ఉనికిని కచ్చితంగా గుర్తించి జంతు, మనుష్యుల మధ్య ఘర్షణలు, జంతువుల వల్ల జరిగే వాహన రోడ్డు ప్రమాదాలను నివారించే డీప్ లెర్నింగ్ ఆధారిత స్మార్ట్ గుర్తింపు వ్యవస్థను ప్రతిపాదించవచ్చని తెలిపారు. జాన్ వెస్లీని కళాశాల యాజమాన్యం అభినందించింది.

నాట్య ప్రదర్శనలో నాగార్జున విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాజమండ్రి శ్రీ శివసాయి కూచిపూడి నృత్య కళాక్షేత్రం వారి 3వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 2న రాజమండ్రిలో నిర్వహించిన జాతీయ స్థాయి (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, ఒడిశా) నాట్య పోటీల్లో పట్టణంలోని నాగార్జున పాఠశాల విద్యార్థి ఎల్ తణ్మయి అద్భుతమైన నాట్య ప్రదర్శన చేసి జాతీయ స్థాయి సీనియర్ విభాగంలో తృతీయ బహుమతితో పాటు నాట్య ప్రజ్ఞ పురస్కారం అందుకున్నారు. జూనియర్ విభాగంలో ఏడవ తరగతి విద్యార్థి వి ప్రశాంతి జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతితోపాటు పారిజాత పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా నాగార్జున పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టుకు విద్యార్థుల ఎంపిక



ప్రజాశక్తి-మైలవరం : మండలంలోని వెల్వడం లకిరెడ్డి పాపులమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి అండర్ -16 కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం టి.బసవరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1న అండర్-16 కబడ్డీ జిల్లా స్థాయి ఎంపికలు విజయవాడలో జరిగాయన్నారు. తమ పాఠశాలకు చెందిన ఎం.వరుణ్, పి.లోకేశ్‌లు అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నీకి ఎంపికయ్యారని, ఈ నెల 7 నుండి 9వ తేదీ వరకు కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

సిఐ కొండలరావుకు సత్కారం



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్టైల్ ఆధ్వర్యంలో కొత్తపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిన్నకొండల రావుకు ఆత్మీయ సత్కార కార్యక్రమం జరిగింది. సోమవారం కొత్తపేట పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొండలరావును కలిసి అభినందనలు తెలియజేశారు. ఇటీవల సంభవించిన మొంథా తుపానులో విశిష్ట సేవలు అందించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుంచి సైక్లోన్ మొంథా ఫైటర్ అవార్డ్ అందుకున్న సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్టైల్ అభినందనలు తెలిపింది. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎన్ని రావు, అధ్యక్షులు బాబురావు, సెక్రటరీ బిఎస్‌కే పట్నాయక్, మాజీ అధ్యక్షులు ఎస్ ఈశ్వరరావు, తదితరులు పాల్గొని సత్కరించారు.

సమాజంలో మార్పునకు సేవా కార్యక్రమాలు దోహదం

● ఎంపి కేశినేని శివనాథ్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

సమాజంలో మార్పునకు సేవా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. భవానీపురంలోని హెచ్.బి. కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సూఫీ సేవా సదన్ కార్యాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా సూఫీ సేవా సదన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, సూఫీ సేవా సదన్ చైర్మన్ ఫైజాన్‌ను అభినందించారు.

వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి : ధ్యానచంద్ర



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : డిసిల్టింగ్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వన్ టౌన్, కేటీ రోడ్, గణపతి రావు రోడ్, చిట్టినగర్, కబేళా, ఎర్రకట్ట, ధర్నా చౌక్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు డీసిల్టింగ్ పనులు కచ్చితంగా జరగాలని, డీసిల్టింగ్ వ్యర్థాలను వెంటనే తొలగించాలని, ప్రతిరోజు త్రాగునీటి పరీక్షలు కచ్చితంగా జరగాలని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, రోడ్డుపైన గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని, మొక్కల శాతాన్ని పెంచాలని, పొంగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. ధర్నాచౌక్‌లో అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ఆహార నాణ్యతలో ఎటువంటి లోపం ఉండరాదని అన్నారు. ఈ పర్యటనలో డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఏళ్ల నిరీక్షణ - సాకారమైన కల

మన వనితలు - విశ్వ విజేతలు
తిరగ రాశారు చరిత్ర
సాధించారు విశిష్ట ఘనత
అందించారు అభిరుచి గల వారికి, అభిమానులకు చేయూత,
నడవాలి వీరి బాటలో యువత.
గమ్యాన్ని చేరే వరకు అలుపెరుగకు
లక్ష్యాన్ని ఛేదించేలా వెన్నుతట్టింది వారిలో ఓ బలమైన కోరిక
అదే అదే గెలవాలి అనే ధృఢమైన కోరిక
పదే, పదే గెలవాలి అనే ప్రబలమైన కోరిక
కలలను సాకారం చేసుకోవాలి అనే స్థిరమైన సంకల్పం
ఫలితం ఓ అద్భుత ఆవిష్కృతం
సాధించారు ఓ చారిత్రక విజయం
నింపారు అందరిలో చైతన్యం.
చేర్చింది వారి కలల తీరాన్ని ఓ నిర్దిష్ట ప్రణాళిక
ఎగురవేశారు నింగిలో భారత దేశ కీర్తి పతాక.
సంపాదించారు ఓ సుస్థిర స్థానాన్ని ప్రతి గుండెలో,
ఈ రోజు మారుమోగుతోంది వారి ఖ్యాతి ప్రతి గొంతులో.
చూపారు మహిళల అన్వేషణకు హద్దులు లేవని,
చాటారు ఏ రంగంలోనైనా ముందు నిలుస్తామని!
క్రికెట్ విశ్వ విజేతలకు అభినందన మందార మాల!

- పల్లవి కంచి, బెంగళూరు
ఫోన్ 9686926737